# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 5, మార్చి 2025 | 16 పేజీలు


## యూరియా అమ్మకాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దు



జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

16లో..



9 లో..

# ఉద్యోగ ఉపాధ్యాయులకు సెల్యూట్

కరీంనగర్, ప్రభాతవార్త:

ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్ , అదిలాబాద్ శాసనమండలి ఉపాధ్యాయ ఎన్నికల్లో బిజెపి చరిత్ర సృష్టించిందని , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య ది చారిత్రక విజయమని , ఎన్నికల్లో బిజెపికి అండగా నిలిచిన ఉపాధ్యాయులకు సెల్యూట్ చేస్తున్నామని, రేయింబవళ్లు కష్టపడిన బిజెపి కార్యకర్తలందరికీ శిరస్సు వంచి వందనాలు తెలియజేస్తున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు విజయోత్సవ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం నుండి కోర్టు చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య విజయం కోసం తపస్ ప్రధాన భూమిక పోషించిందన్నారు. తపస్ నాయకత్వం ఈ ఎన్నికల్లో కష్టపడిన తీరును, దూకుడు చూసి ప్రస్తుతం ఉపాధ్యాయ సంఘాల్లో అలజడి మొదలైందన్నారు.

**బిజెపి కార్యకర్తలకు హాట్సాఫ్**

**టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి చరిత్రను సృష్టించింది**

**టీచర్ ఎమ్మెల్సీ విజయోత్సవ ర్యాలీ**

**బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ గెలుస్తున్నాం**

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

**మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు**

**పూర్తి ఫలితాలు వెలువాడేందుకు మరింత సమయం**



## పట్టభద్రుల ఓట్ల లెక్కింపులో
# బిజెపి ముందంజ

కరీంనగర్,ప్రభాతవార్త: ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో సోమవారం ప్రారంభమైంది...ఈ ఎన్నికల్లో మొత్తం 2,50,328 ఓట్లు పోలయిన విషయం విధితమే..మంగళవారం సాయంత్రం వరకు చెల్లని,చెల్లె ఓట్లను ఎన్నికల అధికారులు,సిబ్బంది వేరు చేశారు...అనంతరం మొదటి ప్రాధాన్యత ఓట్లను లెక్కించడం మొదలు పెట్టారు.

2లో..



16లో..

## మల్కపేట రిజర్వాయర్‌కు
# నీటి విడుదల

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

మధ్యమనేరు ప్రాజెక్ట్ నుంచి ఎట్టకేలకు మల్కపేట రిజర్వాయర్ కు నీటిని విడుదల చేశారు. ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో మిడ్ మానేర్ నుంచి కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్ కు నీటి పంపింగ్ మొదలైంది. హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు.. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలంలోని మిడ్ మానేరు ప్రాజెక్ట్ నుండి కోనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్ కు అధికారులు నీటిని విడుదల చేయడం జరిగింది.

# పట్టభద్రుల ఓట్ల లెక్కింపులో బిజెపి ముందంజ

మొదటి పేజి తరువాయి..

ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ మొత్తం నాలుగు రౌండ్ ఫలితాల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డికి 31117,కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి 25356, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కు 21151 ఓట్లు పోలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు..మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో బిజెపి అభ్యర్థి ముందంజలో ఉన్నారు... 21 టేబుల్స్ ఏర్పాటు చేసి,టేబుల్ కు వెయ్యి చొప్పున ఓట్లను లెక్కించడం జరుగుతుంది.ఒక్కో రౌండ్ కి 21వేల ఓట్లను ఎన్నికల అధికారులు లెక్కిస్తున్నారు.మొత్తం మొదటి ప్రాధాన్యత ఓట్లను సుమారు 11 రౌండ్లలో లెక్కించనున్నారు. మొత్తం లెక్కించాల్సిన ఓట్లు 224000 ఉండగా లెక్కింపు,మంగళవారం రాత్రి 9:30 గంటల వరకు పూర్తయిన ఓట్లు సుమారు 84000 ఉన్నట్లు తెలిపారు.. మిగితా రౌండ్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుంది. .బుధవారం రాత్రి వరకు మొదటి,రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరిగి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది..












## లక్ష్మీపూర్ లో యువకుడి ఆత్మహత్య...

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో కొమ్మ గల్ల పవన్ కళ్యాణ్(22) అనే యువకుడు జీవితంపై విరక్తి చెంది సోమవారం అర్ధరాత్రి ఇంట్లో ఊరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు మంగళవారం మానకొండూరు సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కొమ్మ గల్ల నాంపల్లి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది గా పనిచేస్తున్నాడు. ఆయనకు కూతురు కుమారుడు ఉన్నారు. కూతురు వివాహం రెండేళ్ల క్రితం జరిగింది. కుమారుడు పవన్ కళ్యాణ్ కు గత కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. జ్వరం తగ్గకపోవడంతో మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది సోమవారం అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతుడి నాంపల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఒక్కగాను ఒక కొడుకు పవన్ కళ్యాణ్ ఆత్మహత్య చేసుకోని మృతి చెందడం చూసిన తల్లిదండ్రుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

## తప్పిపోయిన వ్యక్తి, మిస్సింగ్ కేసు నమోదు

చిగురుమామిడి, ప్రభాత వార్త

గత శనివారం రోజున సాయంత్రం నాలుగు గంటల సమయంలో చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బింగి చిరంజీవి (32) అనే వ్యక్తి తమ వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాకపోవడం తో , కొడుకు ఆచూకి కోసం వెతికిన అనంతరం అతని తల్లి అయిన బింగి గౌరవ్వ దరఖాస్తు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడమైనదని ఎస్సై బండి రాజేష్ తెలిపారు. తప్పిపోయిన వ్యక్తిని ఎవరైనా చూసినట్లయితే చిగురు మామిడి ఎస్సై గారికి సమాచారం అందించగలరు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 8712670772 .

## ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

**పరకాల మార్చి 4 (ప్రభాత వార్త ) :** ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పరకాల మున్సిపల్ 10 వ వార్డు మాజీ కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ అన్నారు. తెలంగాణా లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకెళ్లేందుకు పరకాల పట్టణ 10వ వార్డులో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పెద్దపీట వేసిందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు.

## సమానత్వంతోనే సమాజ పురోగతి... కలెక్టర్ ప్రావీణ్య..

ప్రభాతవార్త సుబేదారి:

ఎలాంటి అవాంతరాలు లేకుండా స్త్రీ, పురుష సమానత్వంతోనే సమాజం పురోగతిని సాధిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కళాశాల మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో యాక్సిలరేట్ యాక్షన్ అనే అంశం పై సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గతంలో బాలబాలికల నిష్పత్తితో పాటు విద్యలోనూ వ్యత్యాసం ఉండేదని, కానీ అది నేడు తగ్గిపోతూ వస్తుందన్నారు. సమాజంలో వివిధ అవకాశాలను పొందేందుకు మహిళలకు సమాన హక్కులు రాజ్యాంగంలో కల్పించబడ్డాయన్నారు. మహిళలకు ఉన్నత విద్యను అభ్యసించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలికలు విద్యా, ఉద్యోగ, ఇతర రంగాలలో సమాన అవకాశాలను సాధించాలన్నారు. స్త్రీ,పురుష సమానత్వం సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందన్నారు. మహిళా సాధికారతను సాధించాలని ఆకాంక్షించారు . విద్యా,ఉద్యోగం, ఇలా ఏ రంగంలోనైనా మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. విభిన్న రంగాలలో మహిళలు రాణిస్తున్నారని, ఎంచుకున్న లక్ష్యం కోసం కష్టపడాలన్నారు. ఎంచుకున్న లక్ష్యం కోసం కష్టపడి సాధించి నిరూపించుకోవాలన్నారు. స్త్రీ పురుషులు సమానం అనే భావన సమాజంలో నెలకోనాలన్నారు. ఈ సందర్భంగా ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలియజేశారు. గౌరవ అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ భిన్న రంగాలలో మహిళలు రాణిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. సమాజంలో మహిళలు అనేక విధాలుగా హింసలను, అవమానాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

## స్నేహితునికి అండగా ఆర్థిక సహాయం అందజేత

శంకరపట్నం, ప్రభాతవా

శ్తంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన రాణవేణి సంతోష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా చిన్ననాటి మిత్రులు 2004 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన స్నేహితులు వారి కుటుంబానికి 26,500 రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించి అండగా నిలిచి అతని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## ప్రాథమిక గొర్రెల పెంప్పక దారుల సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

### జి ఎం పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్

శంకరపట్నం, ప్రభాతవా

ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల తోనే అభివృద్ధి సాధిస్తామని జీ ఎం పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ అన్నారు. గొర్రెలు మేకల పెంప్పక దారుల సంఘం మండల గౌరవ అధ్యక్షులు గొర్ల కొమరయ్య యాదవ్ అధ్యక్షతన మండలంలోని సొసైటీ



సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సంఘం సహకారం తో యాదవ, కురుమలు ఆర్థికంగా సామాజికంగా బలపడే అవకాశం ఉందని సహకార సంఘాలను నిర్వీర్యం చేయొద్దని తెలిపారు. అలాగే ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలను పొందే అవకాశం సహకార సంఘాల ద్వారానే లభిస్తుందని సభ్యులు గ్రామాల్లో నూతన పాలకవర్గాలను ఎన్నుకొని జిల్లా యూనియన్ లో భాగస్వాములు కావాలని లేకుంటే వారు జిల్లా యూనియన్ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. మండలంలో 18 సొసైటీ లు ఉండగా కేవలం 6 సంఘాల కు మాత్రమే ఎన్నికలు నిర్వహించారని మిగితా గ్రామాల్లో సొసైటీ లు ఎన్నికలకు దూరంగా ఉన్నాయని సహకార సంఘాల ఎన్నికల నియమావళి గురించి గ్రామాల్లో అధికారులు సభ్యులకు తెలపకపోవడం తో ఎన్నికలు నిర్వహించలేదన్నారు ఇప్పటికైనా అధికారులు గ్రామాల్లోని ప్రాథమిక గొర్రెల పెంపక దారుల సహకార సంఘాల సభ్యులకు అవగాహన కల్పించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జీవాలకు సంబంధించిన మందులు వ్యాక్సిన్లు మండల పశు వైద్యశాలలో అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేర్ల తిరుపతి యాదవ్, చేర్ల కోటయ్య యాదవ్, కన్నెవేని తిరుపతి యాదవ్ ,జినుక రాజయ్య యాదవ్,కేశవేన అయిలయ్య , కొత్తపల్లి రవి, మారవేని రాజయ్య, చెన్నవేని కనుకయ్య, మేడుదల అయిలయ్య, దొంగల తిరుపతి, గుండరపు అనిల్ , కొత్తపల్లి అశోక్, గడ్డి సంపత్, చెన్నవేని తిరుపతి,చేన్నవేని వెంకన్న, ముక్కెర కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో బీజేపీ సంబరాలు...

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా మల్క కొమురయ్య గెలుపొందిన సందర్భంగా మంగళవారం తిమ్మాపూర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. తిమ్మాపూర్ కేంద్రం నుండి సుమారు 100 బైక్ లతో ర్యాలీ బయలుదేరిన బీజేపీ కార్యకర్తలు అల్గునూర్ లో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.మండలం అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది బీజేపీ యే అని గుర్తించిన ఉపాధ్యాయులు తపస్ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య ను మొదటి ప్రాదాన్యత ఓటుతో గెలిపించి ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు తెలిసేలా చేశారని అన్నారు. 317 జివో రద్దు కోసం బీజేపీ అధ్యక్షునిగా ఉన్న సమయంలో బండి సంజయ్ చేసిన నిరసన దీక్ష తో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని పేర్కొన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే చేస్తుందని త్వరలో మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,బిజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, ఓబీసి మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, కిసాన్ మోర్చా నాయకులు బుర్ర శ్రీనివాస్,మధుకర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సింగరేణి మారు పేర్ల సమస్యకు పరిష్కారం చూపుతా

### -రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

త్వరలోనే సింగరేణి మారుపేర్ల సమస్యకు పరిష్కారం చూపుతానని, మారుపేర్ల సమస్య పరిష్కారం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యవుతుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మారుపేర్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్న కార్మికుల పిల్లలకు హామీ ఇచ్చారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సింగరేణి మారుపేర్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్న కార్మికుల పిల్లలు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను మంగళవారం కలిశారు. ఎన్నో సంవత్సరాలుగా సింగరేణిలో మారుపేర్ల సమస్యతో కారుణ్య నియామకాల కింద రావాల్సిన ఉద్యోగాలను యాజమాన్యం ఇవ్వకుండా కార్మికులను ముప్పు తిప్పలు పెడుతుందని ఎమ్మెల్యేకు వారి గోడును వెల్లబుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 30 సంవత్సరాలు కార్మికుడు పని చేసినప్పుడు లేని మారుపేరు ఇప్పుడెక్కడిదని, గత ప్రభుత్వం లాగా హామీలు ఇచ్చి వెనుకాడేది లేదని అన్నారు. సింగరేణి కార్మికులు అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా గౌరవమని, ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు



వెళ్తానని, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క కూడా సింగరేణి సిఅండ్ఎండి బలరాంతో ఈ విషయంపై మాట్లాడారని తెలిపారు. అతి త్వరలోనే న్యాయం చేస్తామని, ఎవరు కూడా బాధపడ వద్దని, అందరూ కూడా ధ్యైర్యంగా ఉండాలని అన్నారు.

# పంట పొలాలకు గోదావరి జలాలు

### ఆనందంలో అన్నదాతలు

**చందుర్తి మార్చి 4 ప్రభాతవార్త:**

వేసవికాలం ఆరంభం కావడంతో పంట పొలాలకు సాగు నీటి ఇబ్బందులు రావడంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలను వదలడంతో పంటలకు కాస్త ఉపశయం లభిస్తుంది, భూగర్భ జలాలు అడుగంటడంతో వరి పంటలు పొట్ట దశలో ఉండడంతో నీళ్లు లేక ఎండిపోగా గోదావరి జలాలు ఉపశయమిస్తున్నాయి, చందుర్తి మండలం బండపల్లి



గ్రామంలో ఊర చెరువు కింద పెద్ద ఎత్తున వరి పంట సాగు చేయగా సమయానికి నీళ్లు సరిపోక పోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉండగా వారానికి రెండుసార్లు గోదావరి జలాలను వదలడంతో రైతులకు కాస్త ఊరట లభిస్తుంది, బండపల్లి ఊర చెరువునుండి నీటిపారుదల శాఖ సిబ్బంది విడతల వారీగా నీటిని వదులుతున్నారు, ఉర చెరువు నుండి మామిడిపల్లి గ్రామానికి వెళ్లి ఉపకాల్వ ద్వారా నీటిని వదలడంతో రైతులు కాలువలో మోటర్లు బిగించి పొలాలకు నీటిని తరలిస్తున్నారు, ఏది ఏమైనా వేసవికాలంలో పంటలు ఎండిపోయే దశలో ఎల్లంపల్లి గోదావరి జలాలు వదలడంతో పంటలకు ఉపశయం కలుగుతుంది, మరో 15 రోజులపాటు గోదావరి జలా లు విడుదల చేస్తే రైతులకు ఇబ్బందులు తప్పుతాయి.

### పదవ తరగతి విద్యార్థులకు

# ఆత్మీయ వీడ్కోలు సమావేశం

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో మంగళవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి పూర్తి చేసుకొని వెళ్తున్న విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు విద్యార్థులు వారికి ఆత్మీయ వీడుకోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే.రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని 10 జిపిఏ సాధించి పాఠశాలకు 100 పలితాలు సాధించి ఉపాద్యాయులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రవీందర్,ఉపాధ్యాయులు కే.సంజీవరెడ్డి,ఎన్.మహేష్ కుమార్, కె.శ్రీనివాస్,ఎ.రజిత,ఎస్.గోపాల్,ఎం.శ్రీనివాస్,ఎం.వ్యాసకృష్ణ, డి. రమేష్, ఎ.రాజశేఖర్,ఎస్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఆర్థిక సహాయం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రామగుండం కార్పొరేషన్ 33వ డివిజన్‌లో నివాసముండే తోటపల్లి రాజ్ కుమార్ స్వప్న దంపతులు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి పిల్లలు నలుగురు అనాథలయ్యారు. వారి ధీన స్థితిని తెలుసుకున్న విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని సభ్యుల ద్వారా అందించారు. భవిష్యత్తులో వారికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, 33వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



మండలంలోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులుకు మంగళవారం ప్యాడ్లు ,పెన్నులు అందించారు. పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థిని విద్యార్థులకు పెద్దలింగాపూర్ గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి గంగాధర్, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు పసుల నరేష్ , బొప్ప రాములు ,జనగాం శ్రీను, పసుల రంజిత్, కాంపెల్లి శ్రీను, పసుల రాజు, మరియు పాఠశాల ఉపాధ్యయులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎస్ విద్యార్థులను అభినందించిన డిఈఓ

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:**



జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచిన ఐ పి ఎస్ పాఠశాల విద్యార్థులను పెద్దపల్లి డిఈఓ మాధవి అభినందించారు. ఈనెల 2న ఆదివారం హైదరాబాదులో విశ్వం ఎడ్యు టెక్, గామా ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్, వేదిక్, గణిత, స్పెల్లింగ్ బి జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థులు మాన్విక్, రితన్య , సంచిత్ లు బహుమతులు అందుకున్న సందర్భంగా డీఈవో మాధవి విద్యార్థులను అభినందించారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# వాహనదారులను ఇబ్బందులు గురిచేసిన వ్యక్తులపై కేసు నమోదు

**ముస్తాబాద్ మార్చి 3ప్రభాతవార్త:**



ముస్తాబాద్‌కు చెందిన వల్లపు దేవరాజు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ వలన చనిపోయిన సందర్భంలో డెడ్ బాడీని పీపుల్స్ హాస్పిటల్ ముస్తాబాద్ వద్ద అంబులెన్స్ లో ఉంచి అక్కడి నుండి ప్రభుత్వ ఆసుపత్రి సిరిసిల్ల కు సిఫ్ట్ చేయుటకు ప్రయత్నించిన పోలీసులను అడ్డుకొని పోలీసుల విధులకు ఆటంకపరిచి రోడ్డుపై వాహనదారులను ట్రాఫిక్ కు అంతరాయం కలిగించిన12 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు ముస్తాబాద్ ఎస్సై గణేష్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.. ఏలాంటి పరిస్థితిలో అయినా డెడ్ బాడీ షిఫ్ట్ చేయుట అడ్డుకున్న వారిపై నష్ట పరిహారం కొరకు రోడ్డు పై ధర్నాలు రాస్త రోకోలు చేస్తే ఎంతటి వారి పైన అయినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడునని హెచ్చరించారు.

# అనంతారంలో ఘోర రోడ్డు ప్రమాదం

### -నుజ్జు నుజ్జయిన ముస్తాబాద్ వాసి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**

మండలంలోని అనంతారం గ్రామ శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదములో వ్యక్తి నుజ్జు నుజ్జయ్యాడు. వివరాల్లోకి వెళితే ముస్తాబాద్ మండలము బధనకల్ గ్రామానికి చెందిన నక్క శంకరయ్య (49) అను అతడు తన బైక్ ఏపి 36 ఏబి 5000 పై పని నిమిత్తం చిన్న కోడూరు మండలం మైలారం ఉదయాన్నే వెళ్ళాడు. పని ముగించుకొని తిరుగు పయనమయ్యాడు. అనంతారం గ్రామ శివారు ప్యాకేజి 4.1 దగ్గర ప్రతిమ కంపెనీకి చెందిన నెంబర్ టీఎస్ 06 యుసి 5282 గల మట్టి లోడుతో వస్తున్న టిప్పర్ వెనుక నుండి బైకును డీ కొట్టడముతో నక్క శంకరయ్య శరీరం నుజ్జు నుజ్జయింది .సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు .మృతుని కుమారుడు రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు పోలీసులు కేసు నమోదు చేశారు. నుజ్జు నుజ్జయిన మృతుని శరీర భాగాలను పోస్ట్ మార్టం నిమిత్తం తరలించిన ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ,కానిస్టేబుళ్లు కుంట శ్రీనివాస్ ,శ్రీకాంత్ రెడ్డి , హోమ్ గార్డ్ బాబు చందర్ లను గ్రామస్తులు ప్రశంసించారు.

# 6 లోపు ఉచిత కుట్టు మిషన్ల దరఖాస్తు హార్డ్ కాపీలను సమర్పించాలి

### -జిల్లా ఇంఛార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగా రెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

మార్చి 6 లోపు ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న మైనార్టీ మహిళలు దరఖాస్తు హార్డ్ కాపీలను సమర్పించాలని జిల్లా ఇంఛార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్లు అందిస్తున్నారని, డిసెంబర్ 16 నుంచి 31 వరకు ఉచిత కుట్టు మిషన్ కొరకు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకొని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయం పెద్దపల్లిలో హార్డ్ కాపీలు ఇవ్వని అభ్యర్థులు మాత్రమే తమ దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత పత్రాలను ఈ నెల 6 లోపల సమీకృత జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు రూమ్ నెంబర్ 232లో ఉన్న జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. నిరుద్యోగ నిరుపేద మహిళలు. విడాకులు తీసుకున్న మహిళలు, వితంతువులు, అనాథ, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.


# పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ టెంపుల్ సమీపంలో పేకాట స్థావరంపై మంగళవారము పోలీసులు దాడి చేశారు. కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేయగా, ఐదుగురు వ్యక్తులు పేకటాడుతూ కనిపించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. వారి వద్ద నుండి 500 రూపాయలు, మరియు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## కోరుట్ల రెనె హాస్పిటల్‌లో
# మొట్ట మొదటిసారిగా మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్స

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని రెనె ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ సెంటర్ లో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు ప్రొ.డా.బంగారి స్వామి గారి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కోరుట్ల మండలంలోని యూసఫ్ నగర్ కి చెందిన పంజాల నర్సాగౌడ్ అనే పేషెంట్ కి మోకాలు కీలు మార్పిడి ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహిం చడం జరిగింది.నర్సాగౌడ్ గత సంవత్సర కాలంగా తీవ్రమైన మోకాలు నొప్పితో బాధపడుతున్నాడు. ఈ సందర్భంగా డా.బంగారి స్వామి మాట్లా డుతూ సామాన్యులకు కూడా మారు మూల ప్రాంతాల్లో సైతం అసామాన్య వైద్యం అందించే లక్ష్యంతో ఉన్నామని, కీలు మార్పిడి శస్త్ర చికిత్స అనేది కేవలం పట్టణాల్లోనే అందుబాటులో ఉందన్నారు. సంస్క ృతికి భిన్నంగా మారుమూల గ్రామాల్లో అతి ప్రధాన సమస్యగా ఉన్న ఈ కీలు మార్పిడి ఆపరేషన్ అనేది అతి తక్కువ ఖర్చులో కోరుట్ల రెనె హాస్పిటల్ లో అందరికీ అందుబాటులోకి తేవాలనే ఒక మంచి లక్ష్యంతో ఇలాంటి ఆపరేషన్లు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్ లో ఇంకా వెన్నెముక ఆపరేషన్లు కూడా కోరుట్ల లో నిర్వహిస్తామని, ఆపరేషన్లో అనస్థీషియా వైద్యులు డా.కటుకం జగదీశ్వర్, క్రిటికల్ కేర్ ఫిజీషియన్ డా.షేక్ సమీర్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల రెనె హాస్పిటల్ లో మొట్టమొదటి సారిగా మోకాలు కీలు మార్పిడి విజయవంతంగా నిర్వహించి నందుకు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ స్టేట్ కౌన్సిల్ మెంబర్, సీనియర్ సర్జన్ డా.అనూప్ రావు, కోరుట్ల ఐఎంఎ అధ్యక్షులు డా.రేగొండ రాజేష్, కార్యదర్శి డా.గంద్ర కేశవ అన్వేష్, కోశాధికారి డా.కటకం జగదీశ్ లు హర్షం వ్యక్తం చేశారు.

# మల్కా కొమురయ్య గెలుపు పట్ల బిజెపి సంబరాలు

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి మండల కేంద్రంలో బానసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబ రాలు చేసుకున్నారు ఈ సందర్భంగా కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి పార్టీ బలపరిచిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య ను మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించిన ఉపాధ్యాయులకు, గెలుపు కోసం పనిచేసిన బిజెపి కార్యకర్తలకు నాయకులకు ఓటర్ మహాశయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ మోసపూరిత గ్యారంటీలకు ఎవరు నమ్మరని తెలంగాణలో కూడా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయమని ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలంగా నమ్ముతున్నారని అదేవిధంగా బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పథకాలు రూపకల్పన చేశారని అదేవిధంగా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించడం ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని తెలంగాణలో బిజెపి గెలవడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, బిజెపి నాయ కులు శనగరపు రమేష్ పుల్లూరి పృథ్వీరాజ్ ,తీర్థాల కుమారస్వామి, రాజేంద్రప్రసాద్, కౌన్సిల్ మెంబర్ చర్లపల్లి రాజు, ఎరవెల్లి అనిల్ రావు, ఎండి తాజుద్దీన్, పులి కొమురయ్య, కొంగరి అనిల్, తోట్ల సతీష్, పుల్ల సదయ్య, ఎంబడి కుమార్,యువ నాయకులు కారెంగుల నవీన్



దాత రాకేష్, గిట్ల రమణారెడ్డి, గిట్ల శ్యాంసుందర్ రెడ్డి చీదూరు రమేష్ సిరిసేటి శ్రీనివాస్ కొల్లూరు మదనయ్య రాచర్ల అశోక్, మెరుగు సారంగం, భూషణ వేణి సత్యనారాయణ, గిట్ల దినేష్ రెడ్డి, కర్రె ప్రభాకర్, కొక్కుల శ్రీకాంత్, రాంనేని శివ, రామినేని సతీష్, పరిస శ్రీనివాస్, మాదుగుల ఎల్లారెడ్డి, యాతం అనిల్, దేవరకొండ శ్రీనివాసు, రెడ్డిపాక శ్యామ్, క్యాతం సాయి, తదితరులు నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఘన విజయం బిజెపి విజయోత్సవ సంబరాలు

జూలపల్లి,ప్రభాతవార్త:



టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య విజయం కోసం ఏకపక్షంగా తీర్పునిచ్చిన ఉపాధ్యాయ లోకానికి బిజెపి వందనాలు తెలియజేస్తూ, జూలపల్లి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణి చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ మాట్లాడుతూ గతంలో కెసిఆర్ ప్రభుత్వం,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయ లోకంపైన కక్ష దొరణి తో వ్యవహరిస్తున్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన ఆలోచన విధానంను మార్చుకోవాలని అన్నారు. 317 జి ఓ కు వ్యతిరేకంగా బండి సంజయ్ నేతృత్వములో బిజెపి పార్టీ మాత్రమే విరోచ్చితంగా పోరాడిందని రాబోయే భవిష్యత్తు లో కూడ అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం పోరాటంలో ముందుండేది బిజెపి పార్టీ ఒక్కటే అని తెలిపారు.ఈ రాష్టం లో గురువులు ఆశీర్వాదం ఇచ్చారంటే రాబోయే స్థానిక,అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనత పార్టీ విజయం సాధ్యం అని అన్నారు.మొదటి ప్రాధాన్యత ఓటు వేసి 5000కూ పైగా మెజార్టీ ఇచ్చి గెలిపించిన ఉమ్మడి కరీంనగర్,మెదక్, నిజామా బాద్,ఆదిలాబాద్ ఉపాధ్యాయ లోకానికి ధన్యవాదాలు తెలిపారు. టీచర్ ఎమ్మెల్సీ జూలపల్లి మండల కన్వీనర్ కంకణాల జ్యోతి బస్,సీనియర్ నాయకులు తానే అశోక్,అమరగాని ప్రదీప్ కుమార్,బొజ్జ సంపత్,మెండే రాజయ్య,భూసారపు రవీందర్ గౌడ్,తీగల అశోక్,గడ్డం తిరుపతి రెడ్డి,దాడి లక్ష్మణ్,గణవేణి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



అంగన్‌వాడి ఆయాలు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సీడీపీవో ఉమారాణి పేర్కొన్నారు.మండలంలోని అనంతారం గ్రామములో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోమంగళవారం జరిగిన అంగన్ వాడి ఆయాల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. సిడిపివో మాట్లాడుతూ మండల పరిధిలో పని చేస్తున్న అంగన్ వాడి ఆయాలు సమయపాలన పాటిం చాలన్నారు. పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పిల్లలని అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భిణీ, బాలింత,పిల్లలకు రుచికరమైన భోజనము అందించాలన్నారు. పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన పరచాలన్నారు. అంగన్వాడీ ఉపాద్యాయులు, ఆయాల ఎంపిక, ప్రమోషన్ లో ఎలాంటి ప్రలోభాలకు లొంగ వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు చంద్రకళ ,సూర్య కళ పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## బిజెపి అభ్యర్థి విజయం పట్ల సంబరాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మల్క కొమురయ్య భారీ విజయం సాధించిన సందర్భంగా టీచర్స్ అందరికి ధన్యవాదాలు తెలుపుతూ బీజేపీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణిచేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎమ్మెల్సీ అసెంబ్లీ కన్వీనర్ సుధవేని మహేష్, కోరుట్ల పట్టణ కన్వీ నర్ అక్కేనపెల్లి వెంకట రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు, ఇట్యాల నవీన్, చెట్లపెల్లి సాగర్, మాజీ కౌన్సలర్ మాడవేని నరేష్, సీనియర్ నాయకులు తిరుమల వాసు, చిరుమల్ల ధనంజయ్ , ఉరుమాడ్ల చరణ్, పొతుగంటి శ్రీనివాస్, గిన్నెల శ్రీకాంత్, ఎర్ర రాజేందర్, కంఠం ఉదయ్, బీజేవైఎం సాడిగే మహేష్, కలల సాయి చందు, తోట దుర్గాప్రసాద్, చింతకింది గోపాల్, ఓం ప్రకాష్, తహర్, నెమూరి విజయ్, గడ్డం రాజశేఖర్, పంబాల అజయ్, తైదల ప్రశాంత్, దామ శ్రవణ్, ఉప్పులుటి రాఘవులు, రాధరపు సత్యనారయణ, మిట్టపెల్లి రవీందర్, హన్మంతు మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేపీఎస్ విద్యార్థులకు ఎలక్ట్రానిక్ ప్రోడక్ట్ మేకింగ్ వర్క్ షాప్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:




కోరుట్ల పబ్లిక్ స్కూల్ లో తెలంగాణ ఇన్నోవేటర్, వైజ్ఞానిక తపస్వి సెన్సార్ మల్లేశం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఎల్ఈడి బల్బుల తయారీ చేయడం నిర్వహించినట్లు కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు. మన గ్రామంలో మన జిల్లాలో, మన రాష్ట్రంలో, మనదేశంలో ప్రాడక్ట్ తయారవుతే యువతకు ఉపాధి కల్పన జరుగుతుందని ఉద్దేశంతో మేకిన్ ఇండియా, లోకల్ ఫర్ లోకల్ ప్రోడక్ట్ కు ప్రాదాన్యత ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు విద్యార్థులకు ప్రోడక్ట్ మేకింగ్ నేర్పిస్తే నిరుద్యోగ సమస్యతో బాధపడకుండా ఉపాధి కల్పించే స్థాయిలో ఎదుగుతారని ఉద్దేశంతో ఎలక్ట్రానిక్ ప్రోడక్ట్ మేకింగ్ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వర్క్ షాప్ లో దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొని 500 ల ఎల్ఈడి బల్బులను స్వయంగా తయారు చేశారని, ఈ సదస్సు లో విద్యార్థులకు లెడ్ బల్బ్ లో వాడే వివిధ కాంపౌండ్స్ పై అవగాహన ,పవర్ సేవింగ్ వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ముమ్ముందు నిత్య జీవితంలో ఉపయోగపడే రియల్లీస్టిక్ ప్రాక్టికల్ వర్క్ షాప్ నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురయ్య గెలుపుతో పాత బస్టాండ్ వద్ద బిజెపి సంబరాలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి మల్క కొమరయ్య గెలుపును పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ మెట్టుపల్లి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద టపాసులు పేల్చి చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. గెలుపు అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ మాట్లాడుతూ ఈ విజయాన్ని కార్యకర్తలకు మరియు ఉపాధ్యాయులకు అంకితం చేస్తూ రానున్న రోజుల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారానికి తీసుకొచ్చే దిశగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల్లో ఇదే ఉత్సాహంతో పనిచేసే మున్సిపల్ ను కైవసం చేసుకోవాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్ ఇల్లెందుల శ్రీనివాస్ బీజేవైఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు దొనికెళ్ళ నవీన్ ఇల్లెందుల కృష్ణమాచారి వెంకట్ రెడ్డి బిజెపి నాయకులు సుంకేట విజయ్ కుదుకల రఘు జంగుల అనిల్ గౌడ్ కొయ్యల లక్ష్మణ్ లోలపు అనిల్ కళాలి రాజ రెడ్డి ముక్క నరేష్ కలిగోట శ్రీకాంత్ తునికి వేణుగోపాల్ కోయిల్ కార్ లింగేశ్వర్ రాజయ్య శ్రీనివాస్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య గెలుపు సందర్భంగా మెట్పల్లి కోర్టులో స్వీట్ల పంపిణీ చేసిన బిజెపి నాయకుడు అడ్వకేట్ కట్కం వేణుగోపాల్ ఈ కార్యక్రమంలో వేణు రాంభూపాల్ దయాకర్ వర్మ పాల్గొన్నారు

## అగ్గి తెగులు నివారణకు చర్యలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అగ్గి తెగులు నివారణకు ప్రతి ఒక్క రైతు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో అగ్గి తెగులు సోకిన పంట పొలాలను మంగళవారం పరిశీలించారు. తెగులు నివారణకు తగిన సూచనలు రైతులకు అవగాహన కల్పించారు. తెగులు సోకిన పంట పొలాలకు యూరియా తగిన మోతాదులో వాడుకోవాలని అందుకు తీసుకోవాల్సిన పలు నివారణ చర్యలు రైతులకు వివరించారు. అదేవిధంగా ఎండు తెగులు నివారణకు తీసుకోవలసిన పలు జాగ్రత్తలు, వాడాల్సిన క్రిమిసంహారక మందులను రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టార్ ఆఫీసులో చోరీకి యత్నం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టార్ కార్యాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి యత్నించిన సంఘటన మంగళ వారం చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మంగళవారం తెల్ల వారుజామున గుర్తు తెలియని వ్యక్తులు సబ్ రిజిస్టార్ ఆఫీసులోకి చొరబడి చోరీకి యత్నించారు. ఉదయం కార్యాలయం తెరిచేందుకు వచ్చిన సిబ్బంది చోరీ ఘటన గుర్తించి సబ్ రిజిస్టార్ కు సమాచారం ఇచారు. జగిత్యాల సబ్ రిజిస్టార్ సుజాత ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. విలువైన పత్రాల కోసం చోరీకి యత్నించినట్టు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## మల్క కొమురయ్య గెలుపు పట్ల బీజేపీ శ్రేణుల సంబరాలు

ప్రభాతవార్త ఎలిగేడు:



ఉమ్మడి మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య ఘన విజయం సాధించడం పట్ల మంగళవారం ఎలిగేడు అంబేద్కర్ చౌరస్తాలో పటాకులు పేల్చి సీతను పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు సీట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గాదె రంజిత్ రెడ్డి గుజ్జుల మల్లారెడ్డి నారాయణస్వామి మల్లారపు అంజయ్య రాయపాక మనోహర్ శ్రీనివాస్ గంగయ్య ఎడ్ల సతీష్ అడ్డగుంట తిరుపతి గౌడ్ సత్యనారాయణ రెడ్డి భోగి కిరణ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే విజయ రమణరావు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గోపతి లింగయ్య, రాముునేని లక్ష్మయ్య, రాముునేని రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు ఈ సందర్భంగా గోపతి లింగయ్య కుమారులు గోపతి తిరుపతి, గోపతి మహేందర్, గోపతి రమేష్ లను అదేవిధంగా రామినేని లక్ష్మయ్య కుమారులు రామినేని రాయమల్లు, రామినేని సమ్మయ్య, రామినేని సునీల్, రాముునేని మల్లికార్జున్, బిడ్డ ఒగ్గే లక్ష్మి అలాగే రాముునేని రాజయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే విజయ రమణరావు తో పాటు స్థానిక నాయకులు వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి, బోడకుంట శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ కుంట రాజన్న, చింతం కుమారస్వామి, నాగపురి రవి, తీర్థాల వీరయ్య గడిగోప్పుల సంతోష్ అల్లం సతీష్ మార్క సతీష్ కొంద్ర లక్ష్మణ్ రాచర్ల రాకేష్ గొర్ల శ్రీనివాస్ గడి గోప్పుల నరేష్ దొమ్మటి సదానందం ఆసంశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగ రంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి కళ్యాణం మహోత్సవం

బుగ్గారం ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం గోపులాపూర్ గ్రామంలో లక్ష్మి నరసింహస్వామి కళ్యాణం మహోత్సవం అంగ రంగా వైభోగంగా జరిగింది శ్రీ నృసింహ స్వామి వరుడిగా అలంకరించుకొని ,గంగుల గౌరవ్ ప్రత్యూష , పైడిపల్లి దంపతులు స్వామి వారి తరఫున శ్రీ లక్ష్మీదేవి వధువుగా అలంకారమై బెల్లంకొండ మహేష్ లహరి గోపులపూర్ దంపతులు అమ్మవారి తరపున కల్యాణంలో పాల్గొన్నారు ప్రజలకు శ్రీ నృసింహ స్వామి జనన రహస్యాన్ని మరియు లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం ఒక అంతర్థాన్ని భక్తలకు వివరించారు కళ్యాణ అనంతరం తీర్థ ప్రసాదాలతో భోజన సౌకర్యం కల్పించారు ఆలయ కమిటీ వారు

# మెట్‌పల్లి వార్త



## విద్యుత్ లైన్ మన్‌ల సేవలు ప్రశంసనీయం

-ఎన్పీడీసీఎల్ ఎస్ఈ షాలియా నాయక్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



విద్యుత్ వినియోగదారుల సేవలో నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించడంలో లైన్ మెన్ ల పాత్ర ప్రశంసనీయమని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శాలియా నాయక్ అన్నారు. లైన్ మన్ దివస్ సందర్భంగా మెట్ పల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ ఈ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, వ్యవసాయ పురోభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కొరకు క్షేత్రస్థాయిలో లైన్మెన్ లు అహోరాత్రులు శ్రమించి మంచి సేవలు అందిస్తున్నారని సిబ్బందిని కొనియాడారు. లైన్ మెన్లు పనికి ఉపక్రమించేటప్పుడు ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రమాదాల నివారణకు పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకోవడం వల్ల తనతోపాటు ఇతరులను కూడా ప్రమాదాల బారి నుండి రక్షించవచ్చని పేర్కొన్నారు. డీఈ గంగారాం మాట్లాడుతూ.. ప్రస్తుత వేసవి కాలంలో ఇంటర్మీడియట్ పరీక్షలు, రంజాన్ తదితర ముఖ్యమైన సందర్భాల్లో అంతరయాలు లేని విద్యుత్ సరఫరా అందించుటకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగం, పరిశ్రమల కొరకు వేలాది కోట్ల విదేశీ పెట్టుబడులకు విద్యుత్ రంగంలో అద్భుతమైన మౌలిక వసతులు కారణమని, అందుకు క్షేత్రస్థాయి సిబ్బంది అవిశ్రాంత కృషి కారణమని ఏడిఈ మనోహర్ తెలిపారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు గతంలో విధుల్లో ఉండి అశువులు బాసిన లైన్మెన్ లకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విదినిర్వహణ సేవలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ఎస్ఈ శాలియా నాయక్, డిఇ గంగారం లు ప్రశంసా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ లు రవి, అజయ్, సబ్ ఇంజనీర్లు రమేష్, అభినయ్, స్రవంతి వివిధ మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించాలి

-డాక్టర్ సంపత్ రెడ్డి

జూలపల్లి, ప్రభాతవార్త:




జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో మానసిక వత్తిడి అధిగమించి, సమయ నిర్వహణ తో ప్రణాళిక ప్రకారంగా చదివినట్లైతే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, డీహైడ్రేషన్ గురికాకుండా సరిఅయిన మోతాదులో నీళ్ళు, ద్రవాలు తీసుకోవాలని విద్యార్థులకు పలు సూచనలు అందించారు. తదుపరి మహిళా సాధికారత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థినీ లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వేతనాలకై రోడ్డెక్కిన పారిశుద్ధ్య కార్మికులు

### ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో

గంభీరావుపేట, ప్రభాతవార్త:



వేతనాలకై పారిశుద్ధ్య కార్మికులు రోడెక్కారు. వేతనాలు చెల్లించాలని కోరుతూ గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించారు. మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో తాము విదులెట్లా నిర్వహిం చేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించాలని అడిగినప్పుడల్లా వారం రోజుల్లో చెల్లిస్తామని చెప్పడం తప్ప చెల్లించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లింపు జాప్యాన్ని నిరసిస్తూ పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవోకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వేతనాలు ఎప్పుడు చెల్లిస్తారో చెప్పేంతవరకు ఆందోళన విరమించేది లేదని రోడ్డుపై కార్మికులు భీష్మించి కూర్చున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో అనుముల రాజేందర్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, స్థానిక ఎస్సై శ్రీకాంత్ కార్మికులను శాంతింప చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించి జనవరి నెల వేతనాలు చెల్లించినట్లు, గత సంవత్సరం నవంబర్ డిసెంబర్ కు సంబంధించిన వేతనాలు చెల్లింపుకు పంపినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నట్లు వారికి వివరించారు. పది రోజుల లోపు వేతనాలు చెల్లింపుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో హామీ ఇవ్వడంతో కార్మికులు శాంతించి ఆందోళనను విరమించారు. పారిశుద్ధ్య కార్మికుల ధర్నా రాస్తారోకోకు గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ, మండల బిజెపి అధ్యక్షులు గంట అశోక్, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చేపూరి ప్రభాకర్, మాజీ సర్పంచ్ రాగిశెట్టి నారాయణ లు ధర్నాలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ గెలుపు పై బిజెపి సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ మెజార్టీతో గెలుపొందడాన్ని హర్షిస్తూ బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండల బిజెపి అధ్యక్షుడు గంట అశోక్ ఆధ్వర్యంలో మంగళవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం ప్రధాన రహదారిలో టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిచి పాగా వేసినట్లే తెలంగాణ రాష్ట్రంలో టీచర్స్ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య భారీ మెజార్టీతో విజయం సాధించడం శుభ పరిణామం అన్నారు. గ్రాడ్యుయేట్ ఫలితాల్లో కూడా బిజెపి జెండా ఎగురవేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడె రమేష్, యువ మోర్చా అధ్యక్షుడు విగ్నేష్ గౌడ్, యువ మోర్చా జిల్లా నాయకులు పరుష గౌడ్, సీనియర్ నాయకులు లక్ష్మీపురం రాజు గౌడ్, డాక్టర్ సత్యనారాయణ, నాగరాజు గౌడ్, ఆంజనేయులు, స్వామి బిక్షపతి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గెలుపుతో బిజెపి సంబరాలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



బీజేపీ అభ్యర్థి టీచర్ ఎమ్మెల్సీ మల్క కొముురయ్య గెలుపుతో బిజెపి నాయకులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బాణ సంచా కాల్చి, సీట్లు పంపిణీ చేశారు. మల్క కొమురయ్య గారి విజయానికి సహకరించిన ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లేశం, దేశెట్టి శ్రీనివాస్, మామిడి హరీష్, మాజీ మండల అధ్యక్షులు సంతోష్, పండుగ లచ్చయ్య, కట్కూరు తిరుపతి, పినికాసి అనిల్ , మారవేనీ రాజు, బొల్లం రామ్ సాగర్, అనంతగిరి అనిల్, దండ్ల సురేష్, జాప శ్రీనివాస్, చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వెల్లుల్ల ఎల్లమ్మ హుండీ ఆదాయం రూ.45 వేలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో గల మండలంలోని వెల్లుల్ల గ్రామ ఎల్లమ్మ దేవాలయము లో దేవాదాయ శాఖ వారి ఆధీనంలో మంగళవారం హుండీలు లెక్కించగా హుండీల ద్వారామొత్తం ఆదాయం రూ,44,918/ సమకూరినట్లు కార్యనిర్వహన అధికారి కాంత రెడ్డి తెలిపారు. అలాగే మిశ్రమ వెండి 10 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ వివిధ ఆలయాల డిప్యుటేషన్ సిబ్బంది విధులు నిర్వహించగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## రేపటి నుంచే ఇంటర్ వార్షిక పరీక్షలు

ముస్తాబాద్ మార్చి 03 ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు రేపటి నుంచి (బుధవారం) నుంచి ప్రారంభం కానున్నాయి.మొదటి రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు తెలుగు,హిందీ, సంస్కృతం, ఉర్దూ పరీక్షలకు హాజరు కానున్నారు.ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమయ్యే ఈ పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యం ఐనా అనుమతించనున్నారు.ముస్తాబాద్ మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరగనున్నాయి.విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.బుధవారం రోజున జరగబోయే పరీక్షకు 255 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు.ఎండ తీవ్రత పెరిగిన నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లో తాగునీరు,ఫ్యాన్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.విద్యుత్,మరగుదొడ్ల సౌకర్యం కల్పించనున్నారు.సి ఎస్ ఎం. సునీత, డి ఓ. ఎన్ శ్రీనివాస్,ఇన్విజిలేటర్ రాజేశ్వర రావు, మురళి, ప్రవీణ్, రాజు, వనిత, అశోక్ కుమార్, ఫయాజ్ ,దేవయ్య, మంజుల, తదితరులు ఉన్నారు.

## బిజెపి శ్రేణుల సంబరాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి మల్క కొమురయ్య భారీ మెజార్టీతో గెలుపొందగా మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిని గోపి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉపధ్యాయుల కోసం 317 జీవో దీక్ష సమయంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచారు.అప్పటి ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు గురిచేసిన తట్టుకొని వారికి మద్దతుగా నిలిచినందుకు బిజెపికి కరీంనగర్, అదిలాబాద్ , మెదక్, నిజామాబాద్, ఉపాధ్యాయులుపట్టం కట్టారన్నారు. టపాసులు కాల్చి సీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, రాజిరెడ్డి, బర్కం లక్ష్మి, బోలగం నాగరాజు, నవీన్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## 20 సంవత్సరాలుగా గల్ఫ్ దేశంలో జీవిత ఖైదు

### -స్వదేశానికి తీసుకురావాలని

### బండి సంజయ్ కు కుటుంబ సభ్యుల వినతిపత్రం

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల సీనియర్ నాయకులు మాలోత్ ప్రకాష్ నాయక్, భూక్య రమేష్ నాయక్ మంగళవారం రోజు గత 20 సంవత్సరాలనుండి సొంత ఊరిలో ఉపాధి లేక బ్రతుకు దెరువు కోసం గల్ఫ్ దేశామైన ఒమాన్ (మస్కట్) దేశం వెళ్లి అనుకోని పరిస్థితులల్లో జైల్లో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న మండలానికి చెందిన బావుసింగ్ నాయక్ తండా, బాబాయి చెరువు తండా, రంగంపేట గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులను జైల్ నుండి విడిపించి సొంత గ్రామాలకు వచ్చేలాగా ఒమాన్ దేశ జైల్ అధికారులతో సంప్రదింపులు జరిపి ఇండియాకు వచ్చేలాగా సహాయం చేయాలనీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లోని అమ్మవారి ఆలయం దగ్గర గల్ఫ్ దేశంలో ఉన్న కార్మికుల తల్లితండ్రులు కుటుంబ సభ్యులతో కలసి వినతిపత్రం ఇచ్చి ఇండియా కు వచ్చేలాగా సహాయం చేయాలనీ కోరారు ఇందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సంబంధిత దేశ విదేశాంగా శాఖల అధికారులతో మాట్లాడి జైల్లో ఉన్న వారి విడుదలకు సహాయం చేస్తానని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించినట్టు తెలిపారు ఇట్టి వినతి పత్రం ఇచ్చే కార్యక్రమంలో మాలోత్ ప్రకాష్ నాయక్, భూక్యా రమేష్ నాయక్, సుధాకర్, తిరుపతి,కిష్టు నాయక్ కుటుంబ సభ్యులు ఉన్నారు

## కొమురయ్యను గెలిపించిన మేధావులకు వందనం

### –ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కమలం జయకేతనం

వీర్నపల్లి ప్రభాత వార్త:

ఉపాధ్యాయ టీచర్స్,(ఎమ్మెల్సీ)ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ బలపరి చిన అభ్యర్థి మల్కా కొమురయ్య మొదటి ప్రాధాన్య ఓట్లతోనే 5277 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించడంతో భారతీయ జనతా పార్టీ వీర్నపల్లి మండల శాఖ అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున స్థానిక అమరవీరుల స్తూపం వద్ద టపాసులు పేల్చి బి జె పి శ్రేణులు సంబరాలు నిర్వహించారు అబద్ధపు హామీలతో గెలవాలనుకున్న ఇతర పార్టీలు గెలవలేవని నిబద్దతగా పనిచేసే వారే ఎన్నికలలో విజయం సాధిస్తారని లక్పతి నాయక్ దుయ్యబట్టారు కమలం వికసిస్తోందని పట్టబద్రుల ఎన్నికలలో కూడా చిన్నమైల్ అంజిరెడ్డి కూడా అధిక మెజారిటీతో గెలుస్తారని దీమాను వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు,భట్టు పిర్యా నాయక్,బోడ వెంకట్, పోతరం నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ బానోత్ శ్రీను నాయక్,బానోత్ రాజు నాయక్ తిరుపతి, దర్శ సింగ్ నాయక్,విష్ణు దేవరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా విద్యోదయ విద్యాసంస్థల 32వ వార్షికోత్సవ వేడుకలు

### హాజరైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

మంగళవారం జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యాసంస్థల 32 వ వార్షికోత్సవ వేడుకలు, పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ విద్యోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఏబూసి రామస్వామి మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆయనకు తనకు ఉన్న స్నేహపూర్వక సంబంధాన్ని గుర్తు చేశారు. ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి విద్యోదయ విద్యాసంస్థలు ఎంతగానో దోహదపడ్డాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటల పోటీలు, క్విజ్ పోటీలు లాంటి రకరకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర రావు, జమ్మికుంట



పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట సిఐ వరంగంటి రవి, ఎంఈఓ హేమలత, విద్యోదయ విద్యాసంస్థల డైరెక్టర్లు జ్యోతి, ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ మహాలక్ష్మి, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కేతమ్మ జాతర మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**ప్రభాతవార్త బీర్పూర్:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని రంగసాగర్ రాయికల్ మండలంలోని కట్కపూర్ గ్రామాల మధ్య ఉన్న వెన్నముద్దల గండి శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ జాతర మహోత్సవ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి మొక్కలు చెల్లించుకున్నారు. గొల్ల కేతమ్మ జాతరకు విచ్చేసినటువంటి ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు స్వామివారి అర్చన పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించినారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ రాయికల్ మండలం ముఖ్య నాయకులు కేడీసీసీ జిల్లా మెంబర్ రామచంద్రరావు, నారపక రమేష్, బనక శంకర్, సాగర్, మహిపాల్ రెడ్డి, నరేందర్, మారుతి, సుశీన్, ప్రభాకర్, గంగాధర్, రమేష్, మరియు



తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరుగా కార్మికులకు ప్రభుత్వమే సంక్షేమ బోర్డు పథకాలను అందించాలి

### ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు ఈ.నరేష్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**




భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టొద్దని, ప్రభుత్వమే నేరుగా సంక్షేమ బోర్డు పథకాలను కార్మికులకు అందించాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు ఈ.నరేష్ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారంకై ఐఎఫ్‌టియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఎఎల్ఓ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించి, ఎఎల్ఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కల కష్టాన్ని నమ్ముకుని జీవిస్తున్న భవన ఇతర నిర్మాణ రంగా కార్మికులు పలు రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని, పనులు దొరకక పని స్థలాల్లో రక్షణ లేక శ్రమకు తగిన ప్రతిఫలం లభించక అనేక అవస్థలు పడుతున్నారన్నారు. అరకొర దొరికిన పనులలో ప్రాణాలను ఫణంగా పెట్టి నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మిక కుటుంబాలు దుర్భరమైన జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు 10వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల అడ్డాల వద్ద కనీస సదుపాయాలు కల్పించాలని, కార్మికులందరికీ పక్కా గృహాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కె.ఎల్లయ్య, ఐ.రాజేశం, ఎం. దుర్గయ్య, జి.మల్లేశం, ఎడ్ల రవి కుమార్, ఎం.కొమరయ్య, బి.రాజనర్సు, గుండు రాజయ్య, కె.రాజమోళి, భూషణం, ఐ.సాంబయ్య, రేణిగుంట్ల సదయ్య, అన్వేష్ తదితరులున్నారు.

## టీచర్ ఎమ్మెల్సీ గెలిచిన సందర్భంగా బిజెపి సంబరాలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి మల్క కొమరయ్య గెలుపును పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసిల్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవలు నిర్వహించడం జరిగింది..... ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ గారు మాట్లాడుతూ ఈ విజయాన్ని కార్యకర్తలకు మరియు ఉపాధ్యాయులకు అంకితం చేస్తూ .. రానున్న రోజుల్లో గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారానికి తీసుకొచ్చే దిశగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలని చెప్పి తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల్లో ఇదే ఉత్సాహంతో రెట్టింపు సీట్లను కైవసం చేసుకోవాలని చెప్పి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి... ఆముదరాజు . బిజెపి జిల్లా కోశాధికారి దశరథ రెడ్డి. కార్యాలయ కార్యదర్శి జంబర్తి దివాకర్. బిజెపి అర్బన్ అధ్యక్షులు రామ్ రెడ్డి. బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు దురిశెట్టి మమత . పట్టణ ఉపాధ్యక్షులు గ్యాదాసు రాజేందర్. ఇట్యాల రాము . మర్రిపల్లి సాగర్ .గుండేటి గోపి .రాపర్తి రాజు కాయతి శంకర్. జున్ను రాజేందర్. భూమి రమణ. మర్రిపల్లి సత్యం. మామిడాల రాజగోపాల్ కవిత. మేడిపల్లి పుష్ప రెడ్డి. మధురిమ. మేకల లక్ష్మి. భానుప్రియ. సోమలక్ష్మి. కడర్ల లావణ్య. తిరుపురం రాము. కొక్కు రాములు .ఒడ్నల మహేష్ . మంచే రాజేష్. కస్తూరి లక్ష్మారెడ్డి. పుప్పల ప్రభాకర్. సిరికొండ శ్రీనివాస్. లింగారెడ్డి. కొప్పు భాస్కర్. తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే

**కోరుట్ల, ప్రభాతవార్త:**



కోరుట్ల పట్టణంలోని వేములవాడ రోడ్ లో గల బీఎస్సి ప్రభుత్వ బాలికల వ్యవసాయ కళాశాలని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వ విద్యాలయానికి ఈ యొక్క కళాశాలను అనుబంధం చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీ అలుగు వర్షిణి ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అందజేశారు. ఇటీవల కళాశాల విద్యార్థులు రోడ్డుపై బైఠాయించిన విషయాన్ని సెక్రటరీ తెలిపి, విద్యార్థులకు ప్రయోగశాల (ల్యాబ్) ఏర్పాటు, మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతిపత్రంలో కోరారు. ఈ అనుబంధం ద్వారా విద్యార్థులకు మెరుగైన వనరులు, అధ్యాపకులు, పరిశోధన అవకాశాలకు అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ఈ అనుబంధం ఒక ముఖ్యమైన దశ అన్నారు. పేర్కొన్నారు. బాలికల విద్యార్థులకు ముఖ్యంగా ప్రత్యేక మరుగుదొడ్లు, అదనపు గదుల వంటి ప్రాథమిక సౌకర్యాలు లేవని వాటికి అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని తెలుపారు. వ్యవసాయ విద్యకు శిక్షణ మరియు ప్రయోగశాల అవసరం అయినప్పటికీ ఈ కళాశాలలో ప్రయోగశాల లేదని అత్యాధునిక పరికరాలతో ఆధునిక ప్రయోగశాల స్థాపనకు అవసరమైన నిధులను అందించాలని కోరారు..

# ల్యాబ్‌లు ఆకస్మిక తనిఖీ

### అనుమతి లేని ల్యాబ్ లు సీజ్ చేసిన జిల్లా వైద్యాధికారి ప్రమోదు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**





జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జగిత్యాల పట్టణ కేంద్రములో అనుమతి లేకుండా నిర్వహింపబడుచున్న ల్యాబొరేటరీ లను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి జగిత్యాల తమ సిబ్బందితో పాటు ఈ నెల 4మంగళ వారము రోజున ఆకస్మికముగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి ప్రమోద్. ఇందులో భాగముగా పాత బస్సు స్టాండ్ సమీపములోగల దుర్గా ల్యాబ్ ను సీజ్ చేయడము జరిగినది. మరియు సమీపములోని లక్ష్మి ల్యాబ్ మూసి ఉండడము వలన వెంటనే రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకో వలసిందిగా ఫోన్ సంభాషణ ద్వారా ఆదేశించనైనది. జంబి గద్దె సమీపములో గల కేర్ ల్యాబ్ ను సీజ్ చేయడమైనది. తేజస్విని ల్యాబ్ మూసి ఉండడము వలన వెంటనే రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా ఫోన్ సంభాషణ ద్వారా ఆదేశించనైనది. సందర్భంగా జిల్లా విద్యాధికా ప్రమోద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని అన్ని ప్రయివేట్ ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు, ఆయుష్ ఆసుపత్రులు, డెంటల్ ఆసుపత్రులు, కంటి ఆసుపత్రులు మరియు మెడికల్ ల్యాబొరేటరీలు అన్నియు విధిగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆక్ట్ 2010 క్రింద రిజిస్టర్ చేసుకొనవలసిందిగా తెలియచేయడమైనది. ఇంతకూ మునుపు రిజిస్టర్ ఆయిన ఆసుపత్రులు గడువు ముగియక ముందు రేనివల్ కొరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలియపరచనైనది. గడువు ముగిసిన పిమ్మట దరఖాస్తు చేసుకొనినచో గడువు ముగిసిన తేదీ నుండి దరఖాస్తు చేసుకొనిన తేది నాటికి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆక్ట్ రూల్ 25 (1) క్రింద రోజుకు 100/ చొప్పున జరిమానా విధించబడును అని పేర్కొన్నారు

## ఉద్యోగ ఉపాధ్యాయులకు సెల్యూట్

### బిజెపి కార్యకర్తలకు హాట్సాఫ్

### టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి చరిత్రను సృష్టించింది

### టీచర్ ఎమ్మెల్సీ విజయోత్సవ ర్యాలీ

### బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ గెలుస్తున్నాం

### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్,ప్రభాతవార్త:

ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్ , అదిలాబాద్ శాసనమండలి ఉపాధ్యాయ ఎన్నికల్లో బిజెపి చరిత్ర సృష్టించిందని , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య ది చారిత్రక విజయమని , ఎన్నికల్లో బిజెపికి అండగా నిలిచిన ఉపాధ్యాయులకు సెల్యూట్ చేస్తున్నామని, రేయింబవళ్లు కష్టపడిన బిజెపి కార్యకర్తలందరికీ శిరస్సు వంచి వందనాలు తెలియజేస్తున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపు విజయోత్సవ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం నుండి కోర్టు చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్కా కొమరయ్య విజయం కోసం తపస్ ప్రధాన భూమిక పోషించిందన్నారు. తపస్ నాయకత్వం ఈ ఎన్నికల్లో కష్టపడిన తీరును, దూకుడు చూసి ప్రస్తుతం ఉపాధ్యాయ సంఘాల్లో అలజడి మొదలైందన్నారు. ప్రస్తుతం ఎంతోమంది ఉపాధ్యాయులు తపస్ వైపు చూస్తున్నారన్నారు. ప్రధానంగా ప్రధాని నరేంద్ర మోడీ పాలను నమ్మి ఓటు వేస్తామని, 12 లక్షల 70 వేల టాక్స్ ఎగ్జామ్షన్ మరిచిపోమని ఎంతోమంది ఉపాధ్యాయులు ప్రచార సందర్భంగా తెలియజేశారు. శక్తివంతమైన దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న మహానీయుడు మోడీ పట్ల ఉన్న అభిమానాన్ని ఉపాధ్యాయులు ఎన్నికల్లో చూపించారని, వారందరికీ బిజెపి పక్షాన వందనాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థిని నిలబెట్టలేని కాంగ్రెస్ , బి ఆర్ఎస్ లు బిజెపిని ఒడగొట్టడానికి అనేక కుట్రలు చేశాయని, ఆ రెండు పార్టీలు ఎన్నికల్లో ఒకటయ్యాయని , లోపాయి కారి ఒప్పందాలతో కోట్ల రూపాయలను పుట్నాలు పంచినట్టు పంచిన వాళ్లకు వ్యతిరేక తీర్పునిచ్చారన్నారు. 317 జీవో కోసం వ్యతిరేకంగా ఆనాడు కరీంనగర్ లో కొట్లాడిన బిజెపి కార్యకర్తలను ఉపాధ్యాయులు మర్చిపోలేదన్నారు. ఆరోజున కెసిఆర్ కు భయపడి ఏ ఉపాధ్యాయ సంఘం కూడా కొట్లాడడానికి ముందుకు రాలేదని , కేవలం తపస్ ఒక్కటే ఉపాధ్యాయులకు అండగా నిలిచిందన్నారు. ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను రాష్ట్ర ప్రభుత్వం గ్రహించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ , పిఆర్సి , 5 డి ఎ , గ్రాటివిటీ, పెన్షన్ లాంటి అనేక విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వివరిస్తున్న తీరుపై ఆయన మండిపడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం గోసపెడుతుందన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రమోషన్లను తప్పకుండా ఇవ్వాలన్నారు. పైసలు ఆపడానికి గత కెసిఆర్ లాంటి మూర్ఖుడు 58 సంవత్సరాల నుండి 61 సంవత్సరాల వరకు వయో పరిమితిని పెంచారని తెలిపారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని అవలంబిస్తే ఆ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంతో కళాశాల యాజమాన్యాలు ఎంతో ఇబ్బంది పడుతున్నారాన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా కళాశాల యాజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయని , దీనికి ప్రధాన కారణం ఫీజు రియంబర్స్మెంట్ బకాయి లేనన్నారు. దాదాపు 7,000 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాల్సి ఉందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి , ఎంతోమంది మంత్రులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం చేయడానికి వచ్చిన ఆ ఎన్నికల్లో కూడా వారికి నిరాశ ఎదురవుతుందని, ఈ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థి మనస్ఫూర్తిగా గెలవాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వం దిశా నిర్దేశంలో ఇది మూడో విజయమన్నారు. ఇలాంటి విజయాలు ఇంతటితో ఆగవని , తెలంగాణలో బిజెపి శకం ఆరంభమైందని, కిషన్ రెడ్డి నాయకత్వంలో లోకల్ బాడీ ఎలక్షన్స్ లో బిజెపి శక్తి చాటి చెబుతామని అన్నారు. వార్డు మెంబర్ మొదలుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్ కౌన్సిలర్, చైర్మన్, మేయర్ ఎన్నికల్లో పార్టీ క్యాడర్ ను గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.



## బిజెపి ఎమ్మెల్సీగా కొమురయ్య గెలుపు పట్ల సంబరాలు..

### బిజెపి మండల అధ్యక్షులు కందిరాజు రెడ్డి..

మానకొండూర్,ప్రభాతవార్త :

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య గెలుపు పట్ల మంగళవారం మానకొండూరు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ, నిర్వహించి సంబరాలు చేపట్టారు. ముందుగా కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ



చేపట్టి బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కందిరాజిరెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కొమురయ్యను టీచర్స్ గెలిపించి చరిత్రను సృష్టించారన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల బిజెపి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కర చారి,జిల్లా నాయకులు అంబటి తిరుపతి రాజు, మాచర్ల కోటేశ్వర్, మియాపురం లక్ష్మణ చారి, మొగిలి శ్రీనివాస్, మండల నాయకులు ఎదులాపురం అశ్విన్, మీసా రమణయ్య, భాషా బోయిన ప్రదీప్ యాదవ్,సతీష్, బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండలం లో బీజేపీ సంబరాలు

చిగురుమామిడి, ప్రభాత వార్త

భారతీయ జనతా పార్టీ బలపరిచినటువంటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య విజయోత్సవ సంబరాలను భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్కా కొమురయ్య గెలుపు కోసం కృషి చేసినటువంటి చిగురుమామిడి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు పచ్చాస్ ప్రభారీలకు, బూత్ ఇన్చార్జిలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఓట్లేసి గెలిపించినటువంటి చిగురుమామిడి మండల ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. 5777 అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం అనేది ఓ చారిత్రాత్మక విజయంగా అభివర్ణిస్తూ భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని, బండి సంజయ్ కుమార్ నాయకత్వాన్ని బలపరిచినటువంటి తెలంగాణ ఉపాధ్యాయ బృందానికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కోమటి రెడ్డి భగవాన్ రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, తాజా మాజీ ఉప సర్పంచ్ బుధర్తి మహేందర్, జంగా శ్రీనివాస్ రెడ్డి, పన్యాల శ్రీధర్ రెడ్డి, గర్దాస్ సతీష్, కంది శంకర్, సంధవెని బాలయ్య,భీమర లక్ష్మణ్, గంధే చిరంజీవి, పడాల శ్రీనివాస్, పెండ్యాల రవీందర్, పిరాల రవీందర్, చెరుకు రాజయ్య, నడిగొట్టు కిరణ్, శ్యామమకూర శేఖర్ రెడ్డి, గుళ్ళ రాజు, గూళ్ళ సంపత్, గుళ్ళ సాయి కృష్ణ, సిందెంకి అనిల్, కోయడ నాగార్జున, కన్నం శ్రీనివాస్, బండి సందీప్, కానవేనీ రజనీకాంత్, మధుగిరి రాజు, మల్లం సతీష్, పొన్నం శ్రీకాంత్, పైసా అనిల్, పైసా శేఖర్, కొలిపాక మల్లేష్, చందు, తదితరుల పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే గంగుల

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలో ఈనెల రెండవ తేదీన శ్రీపదరావు మెమోరియల్ రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా



కరీంనగర్ నగరంలోని ఎస్. ఆర్. ప్రైమ్ పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థినీ విద్యార్థులు వివిధ మెడల్స్ సాధించారు. వారు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల వారు సాధించిన పథకాలను విద్యార్థులకు అందజేసి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరాటే చీఫ్ ఇన్ స్ట్రక్టర్ సురభి వేణుగోపాల్, ఎస్సార్ ప్రైమ్ జోనల్ ఇంచార్జ్ శశిధర్, పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి, పాఠశాల ఇంచార్జ్ వరుణ్ రావు,పిఈటి వంశీ, ఉన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుతో నాయకుల సంబరాలు

శంకరపట్నం, ప్రభాతవార్త

టీచర్స్ ఎమ్మెల్సీ గా బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య అత్యధిక మెజారిటీతో గెలుపొందడంతో మంగళవారం శంకరపట్నం మండల



కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి,నాయకులు దొంగల రాములు, రాసమల్ల శ్రీనివాస్, కొయ్యడ కుమార్ యాదవ్, చెర్ల శ్రీనివాస్,నిమ్మశెట్టి సంపత్, అంతం రాజిరెడ్డి, దాసరపు నరేందర్, బిజిలి సారయ్య, చిక్కుల శ్రీకాంత్, పల్లే శివారెడ్డి, పడాల వెంకటలక్ష్మి, పల్లె శివారెడ్డి, మందాడి జగ్గారెడ్డి, దాసరి సంపత్, బొజ్జ సాయి ప్రకాష్, బోడ సుధాకర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడు తాడిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు

శంకరపట్నం, ప్రభాత వార్త

మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన మొలుగూరి రఘుపతి గీతా కార్మికుడు మంగళవారం ఉదయం తాడిచెట్టు పైనుండి జారిపడటంతో తీవ్ర గాయాలయ్యాయి గమనించిన స్థానికులు 108 సమాచారం అందించడంతో హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవి శంకర్

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయిని పల్లి మండలం మల్లాపూర్ (ఆమ్లెట్ గ్రామం రేగుల పల్లి) బిఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు వల్లకొండ భూంరెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవి శంకర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ అజ్జు, మాజీ సర్పంచులు చిందం రమేష్, శంకరయ్య, గుంటి శంకర్, ఆరె రాజు, సోషల్ మీడియా కన్వీనర్ కమల్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల సందర్శన

కమలాపూర్, ప్రభాత వార్త:



జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల రాష్ట్ర కన్సల్టెంట్ వినయ్ హన్మకొండ జిల్లా పరిధిలో ఉన్నటువంటి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరలను ఉప్పల్ పిహెచ్‌సి పరిధిలోని గుండేడు, పిహెచ్‌సి కమలాపూర్ పిఎస్సి పరిధిలోని గూడూరు, అంబాల, కేశవపూర్ గ్రామాలలో అధికారులు సందర్శించారు. నాణ్యత హామీ ప్రమాణాల కోసం సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం అధికారి యండి. రుకుముద్దీన్, ఇంచార్జీ జిల్లా నాణ్యత ప్రమాణాల మేనేజర్ సాగర్ అదే విధంగా ఉప్పల్, కమలాపూర్ పిహెచ్‌సిల మెడికల్ ఆఫీసర్స్, పల్లె దవఖాన డాక్టర్ సంయుక్త, డాక్టర్ మాధవి, మెడికల్ స్టాఫ్ లు పాల్గొన్నారు.

## మల్కా కొమురయ్య గెలుపు పట్ల సంబరాలు



**కమలాపూర్, ప్రభాత వార్త:** కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుండి బిజెపి బలపరిచిన అభ్యర్థి మల్కా కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులందరికీ భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల పక్షాన పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాం. ఈ విజయం ఉపాధ్యాయుల విజయంగా అభివర్ణిస్తూ కమలాపూర్ మండలంలోని స్థానిక విశ్వ భారతి పాఠశాలలో ఉపాధ్యా యులకు తిలకం దిద్ది స్వీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ శాసనమండలిలో ఉపాధ్యాయుల తరఫున మాట్లాడే గొంతుక మల్కా కొమురయ్య అని, తెలంగాణ ఉద్యమ సమయంలోనూ, సకల జనుల సమ్మెలో 32 రోజుల పాటు వేలాది మంది ఉపాధ్యాయులతో కార్యక్రమాలు నిర్వహించారు. సిపిఎస్ రద్దుకై ఉపాధ్యాయుల తరఫున పోరాటం చేశారు. 11వ పిఆర్‌సి కోసం ఇందిరా పార్కులో ధర్నా నిర్వహించారు. జీవో 317 వలన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడారని, ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు బిజెపి అంకిత భావంతో పనిచేస్తుందని, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, హన్మకొండ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, సీనియర్ నాయకులు నాసాని రాజు, ఎడ్ల రాజేందర్, ఆడెపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిరి సహస్రకు సిఏ ఫలితాల్లో ఆల్ ఇండియా 35 వ ర్యాంక్

కమలాపూర్, ప్రభాత వార్త:





హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన చేరాల సిరికి ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ఫలితాల్లో ఆల్ ఇండియా లెవెల్ లో 35వ ర్యాంకు సాధించింది. గ్రూప్ - 1 లో 216 మార్కులు, గ్రూప్ - 2 లో 246 మార్కులు కలిపి మొత్తం 462 మార్కులతో ఆల్ ఇండియా 35 వ ర్యాంకు సాధించింది. చేరాల రాజ్ కుమార్ - సరస్వతి దంపతుల కుమార్తె చేరాల సిరి సహస్ర చిన్నతనం నుంచి చదువు పట్ల ఆసక్తి పెంచుకొని తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉత్తమమైన మార్కులు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని సిరి అన్నారు. తన తల్లిదండ్రులు చదువు పట్ల నిర్లక్ష్యం చేయకుండా తన భవిష్యత్తు కోసం ఎంతో కష్టపడి తన కృషికి గుర్తింపు ఉండే విధంగా తనలో ఆత్మవిశ్వాసాన్ని నింపారని, తల్లిదండ్రుల సహకారం, సాధించాలని సంకల్పమే తనకు ఈ ర్యాంకు రావడానికి కారణమని సిరి అన్నారు. అంతే కాకుండా గతంలో రాసిన ఇంటర్మీడియట్ పరీక్షల్లోను సిరి రాష్ట్ర స్థాయిలో మెదటి ర్యాంక్ సాధించింది. కాగా సిరి కి కుటుంబ సభ్యులతో పాటు, అది.కారులు, మిత్రులు, ప్రజా ప్రతినిధులు, పలువురు అభినందనలు తెలిపారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలకు హుజురాబాద్ పట్టణంలో విద్యార్థుల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లను చేశారు. హుజురాబాద్ పట్టణంలో ఇంటర్ విద్యార్థుల కోసం మూడు పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, మైనారిటీ గురుకుల పాఠశాల, కాకతీయ జూనియర్ కళాశాలలు సెంటర్ లుగా కేటాయించగా మొత్తం హుజురాబాద్ లో 777 మంది విద్యార్థులు మొదటి సంవత్సర పరీక్షలకు హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు.

## బేతిగల్ లో రెండవ రోజు కొనసాగుతున్న గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో మంగళవారం భూ లక్ష్మి - మహా లక్ష్మి, బొడ్రాయి జాతర యాగశాల ప్రవేశం, శాంతి పాఠం, కుంభ ఆవాహన, ఆరాధన, అహహిత దేవత వాహనం, విగ్రహాలకు పంచామృతాభిషేకం చేసుకున్న సందర్భంగా గ్రామ దేవతల ప్రతిష్ట ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగగా, గ్రామ ప్రజల సమక్షంలో ఆడబిడ్డలు మంగళ హారతుల గ్రామదేవతలైన భూలక్ష్మి - మహాలక్ష్మి, బొడ్రాయి దేవతల అనుగ్రహంతో, అష్టదిక్పాలకులు దద్దరిల్లిలా, గ్రామ దేవతలకు అర్చనలు, అభిషేకాలు, సంకల్ప బలంతో హిందూ సంప్రదాయబద్ధంగా, హైందవ ధర్మంతో కూడిన మంత్ర, శాస్త్ర యుక్తంగా బ్రాహ్మణులు పూజలు జరిపిస్తూ సకల దేవతల అనుగ్రహం గ్రామానికి ఉండాలని, సకల దోషాలు పోయి సకల శుభాలు కలిగి గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో, సిరిసంపదలతో కలిగి ఉండాలని కోరుకొని గ్రామ ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిల్డింగ్ సంఘం కరపత్రాల ఆవిష్కరణ

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలో లేబర్ అడ్డ వద్ద తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్క్స్ యూనియన్ కరీంనగర్ లో బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరుగు మూడవ మహాసభ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిల్డింగ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని 23 గ్రామాల నుండి భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మూడవ మహాసభలు విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గజ్జి ఐలయ్య, ఏఐటియుసి నాయకులు ధర్మల రామ్మూర్తి, శంకరపట్నం మండల నాయకులు ఎండి. ఖాజా పాషా, గోదారి లక్ష్మణ్, కుమారస్వామి, లక్ష్మి, అంజవ్వ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## 7న సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జయప్రదం చేయండి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఆశ వర్కర్స్ వద్దకి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ సందర్శించి ఈనెల 7వ తేదిన సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం ముకుంద లాల్ మిశ్రా భవన్‌లో జరిగే అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం విజయవంతం చేయాలని కోరారు. భారతదేశంలో దాదాపు 70 శాతం మహిళలు నిరుద్యోగులు ప్రమాదకరమైన స్వభావం కలిగిన పనుల్లో ఎక్కువగా పని చేస్తున్నారని తెలిపారు. దీనితో పాటు ఎటువంటి వేతనాలు చెల్లించని పనుల్లో మహిళల వాటా పెరుగుతుందని అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, జాతీయ ఆరోగ్య మిషన్ మొదలైన కేంద్ర పథకాలలో పనిచేసే కార్మికులు అత్యధికలు మహిళలే వీరిని బిజెపి ప్రభుత్వం కార్మికులుగా గుర్తించలేదని తెలిపారు. ఆశ వర్కర్స్ ని కార్మికులుగా ఉద్యోగుల గుర్తించి రెగ్యులర్ చేయాలని, మహిళలతో రాత్రి వేళలో పని చేయించకూడదని డిమాండ్లతో ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నమని కోరారు. పెద్ద ఎత్తున జిల్లాలోని ఆశా కార్మిక వర్గం హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మారెళ్ళ శ్రీలత, సిఐటియు నాయకులు చెల్పూరి రాము, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సుజాత, స్వప్న, కవిత, కోమల తదితరులు పాల్గొన్నారు.

## మల్కపేట రిజర్వాయర్‌కు నీటి విడుదల

- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



కొనరావుపేట, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని మిడ్ మానేరు ప్రాజెక్ట్ నుంచి కొనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్‌కు అధికారులు నీటిని విడుదల చేశారు. రైతులకు నీటి విడుదల కోసం ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిలు మంత్రి ఉత్తం కుమార్ రెడ్డితో మాట్లాడి అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవతో రైతులకు సాగునీటిని విడుదల చేశారు. మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు లక్ష్యం

**-ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**
**-అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

గోదావరిఖని, ప్రభాతవార్త:



అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. టియుఎఫ్ఐడిసి నిధుల నుండి 29.5 కోట్ల రూపాయలతో గోదావరిఖని వ్యాపార కేంద్రాలైన లక్ష్మీనగర్, కల్యాణ్ నగర్, మేదరబస్తీ, ఉల్లిగడ్డల బజార్‌లో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్, సిసి రోడ్డ నిర్మాణం పనులను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పకుండా వ్యాపారస్తుల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. వ్యాపార కేంద్రాల వద్ద జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, వాటర్ లైన్ పనుల వల్ల కొంత ఇబ్బంది పడ్డ పూర్తి స్థాయిలో రాబోయే తరాల భవిష్యత్తు కోసం ఆలోచించి 30 నుండి 40 సంవత్సరాల వరకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం, పాలకుల నిర్లక్ష్యం వల్లనే గోదావరిఖనిలోని వ్యాపార కేంద్రాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. రామగుండం నియోజక వర్గంను అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుకోవడంలో వ్యాపారస్తులు అందరూ పూర్తి స్థాయిలో అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు గట్ల రమేష్, ఎండి.ముస్తాఫా, బాలరాజ్‌కుమార్ తదితరులున్నారు.

# బిజెపి విజయోత్సవ సంబురాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్‌ఆదిలాబాద్‌మెదక్ నిజామాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో బిజెపి మద్దతుతో పోటీ చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య ఘన విజయాన్ని సాధించిన సందర్భంగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా బాణ సంచా కాల్చి, స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ ఉపాధ్యాయ మిత్రులు చూపించిన ఆత్మీయతకు, బిజెపి అభ్యర్థికి అందించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. మల్కా కొమురయ్య విజయం ఉపాధ్యాయ సమాజం ఆశయాలకు ప్రతిబింబంగా నిలుస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు, విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామగుండం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మచ్చ విశ్వాస్, మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, కోడూరు రమేష్, మిట్టపల్లి సతీష్, బిజెపి నాయకులు తోట కుమారస్వామి, తడగొండ నరసయ్య, అందే రాజ్ కుమార్ చారి, పెండ్యం సత్యనారాయణ, మామిడి వీరేశం, బూడిద రమేష్, జనగామ శివరాం, జక్కన్న బాలు, ఆకాష్ గౌడ్, అయితే పవన్, ప్రవీణ్, గంగరాజు, కందుల సంతోష్, కందుల పుష్పలత, పద్మ, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతన జీవోల సాధనకై 6న కలెక్టరేట్ వద్ద ధర్నా

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

కనీస వేతన జీవోల సాధనకై ఈ నెల 6న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను చేపట్టనున్నట్లు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల జీవోలను సవరించి, కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ మార్చి 1 నుంచి 7వరకు జరప తలపెట్టిన కనీస వేతనాల క్యాంపెయిన్‌లో భాగంగా సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఎస్‌సికెస్) ఆధ్వర్యంలో ఆర్జీ 1లోని ఉదయ్ నగర్ జోన్, సూర్యనగర్, జీఎం కాలనీలలో కరపత్రాలు విడుదల చేసి, అడ్డా మీటింగ్స్‌ను మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను సవరించక పోవడంతో కార్మికులు కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు ఆ హామీలు అమలు చేయలేదని ఆయన అన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నట్లు, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులను



కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి, ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు నందిని, ఉపేందర్, ఉపాధ్యక్షులు రాజు, కార్మికులు దీక్ష కుమారి, రాజేశ్వరి, జయలక్ష్మీ, స్వరూప, మమత, జయ, సునీత, మరియమ్మ, వెంకటేష్, పోషమ్మ, మీన, శారద, కొమురమ్మ,హరి, శేఖర్, కొమురయ్య, ఈశ్వర్, మల్లయ్య, కృష్ణవేణి, రమణమ్మ, ఆనంద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి 4వ బోర్డు సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి నాల్గవ బోర్డు సమావేశం తెలంగాణ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ అధ్యక్షతన కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో మంగళవారం జరిగింది. సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని అన్ని షెడ్యూల్ రంగాల్లో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతనాల సవరణపై చర్చించారు. కార్మికులు, యజమాన్య ప్రతినిధులు సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడిరచారు. ప్రధాన సభ్యులు కనీస వేతన కార్యదర్శి శ్యామ్ సుందర్ జాజు, కార్మిక ప్రతినిధులు ఎస్.నరసింహా రెడ్డి, పిచ్చి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ యూసుఫ్, రాజు ముదిరాజ్, యాజమాన్య ప్రతినిధులు మీళా జయదేవ్, నర్ర రవి కుమార్, బాసాని చంద్రప్రకాశ్, ప్రొఫెసర్ రవి, ప్రొఫెసర్ వాసంతి పాల్గొన్నారు. కార్మికుల ఆర్థిక స్థితి మెరుగుపడేలా వేతన సవరణ అవసరమని ప్రతినిధులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. సమావేశంలో వివిధ అంశాలపై చర్చించాక, రెండు వర్గాల మధ్య ఓ అంగీకారం జరిగింది. వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులకు సముచిత వేతనం అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని మండలి తీర్మాణం చేసింది.



సిఫారసులను తక్షణమే పరిశీలించి ప్రభుత్వ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికుల ఆర్థిక భద్రతను, సామాజిక సంక్షేమాన్ని మరింత బలోపేతం చేస్తుందని, రాబోయే అతి కొద్ది కాలంలో ఇది జరగనుందని స్పష్టం చేశారు.

## పెద్దపల్లి వార్త

# ఎల్ఆర్ఎస్ ఫీజులపై 25 శాతం మినహాయింపు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ప్రభుత్వం 25 శాతం మినహాయింపు కల్పిస్తున్నట్లు కమిషనర్ మమ్మద్ నియాజ్ తెలిపారు. మంగళవారం కమీషనర్ మాట్లా డుతూ లే అవుట్ రెగ్యులైజేషన్ స్కీం పరిధిలో మార్చు 31 లోపు ఫీజులు చెల్లించి తమ ఆస్తులను రెగ్యులరైజేషన్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని నిర్ణీత గడువులోపు ఫీజులు చెల్లించి ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మండలంలోని సుద్దాల గ్రామంలో మంగళవారంజిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి కాళిం దిని దేవి పర్యటించి ఉపాధి హామీ పథకంలో జరుగు తున్న పనులు, నర్సరీని పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న చోట ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ నిబంధనల ప్రకారం రోడ్డు నిర్మాణ పనులు చేయాలని, రూపాయలు 300 కూలీ వచ్చేలా కొలతల ప్రకారం పనులు చేయాలని సూచించారు. అనంతరం సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయ దుకాణ సముదాయంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలించారు. తినుబం డారాలను శుభ్రంగా రుచికరంగా తయారు చేయాలని సూచించారు. వీరి వెంట ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఏపీవో మల్లేశ్వరి, జే ఈ రాజ్ కుమార్ ,పంచాయతీ కార్యదర్శి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై సంబరాలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:




ఉమ్మడి మెదక్ ,నిజామాబాద్, అదిలాబాద్ , కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య ఘన విజయం సాధించిన సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద బాంబులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపారు. పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకంలో బిజెపి పై ఉన్న అపారమైన విశ్వాసం, నమ్మకం మరింత బలపడిందన్నారు. ఈ కార్యక్రమంలో కడారీ అశోక్ రావు, నాగుల మల్యాల తిరుపతి, కామని రాజేంద్రప్రసాద్, లంక శంకర్, గజ భింకర్ పవన్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

**కళాశాలలో పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి**

చందుర్తి,మార్చి 4: ప్రభాతవార్త :



ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరిండెంట్ కృష్ణకర్ తెలిపారు, ఇంటర్మీడియట్ పరీక్షలకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు136, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 94 మంది మొత్తం 230 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందుకోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి,పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరిండెంట్ మాడుగుల కృష్ణకర్ తెలిపారు,పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు, విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, వైద్య సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, విద్యార్థులు ఉదయం అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణం లో చక్కగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.

## చందుర్తి లో బిజెపి పార్టీ సంబరాలు

చందుర్తి ఫిబ్రవరి 4 ప్రభాత వార్త:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ముల్క కొమురయ్య విజయం సాధించడం పట్ల చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు, ఈ సందర్భంగా విజయేందర్ మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య గెలుపుతో తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు, కొమురయ్య విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పొంచేట్టి రాకేష్ మండల ప్రధాన కార్యదర్శి గంగరాజు నాయకులు పత్తిపాక శ్రీనివాస్, కొక్కుల నరేష్, తోట శంకర్,అయోధ్య పర్శరాములు,మట్కాం మల్లేశం , చింతకుంట సాగర్, తిప్పని శ్రీకాంత్,పెరుక రంజిత్ చింతకుంట శ్రీనివాస్, మహేష్, సిర్రం తిరుపతి, తిరుపతి, బందెల వెంకటేష్, లింగాల రాజయ్య, సిరికొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ చలిగల్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను మంగళ వారం రోజున బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి కి వారి స్వగృహంలో కలిసి అందించిన ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల సబ్స్టేషన్‌లో జాతీయ లైన్మెన్ దివాస్ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని విద్యుత్ కార్యాలయం లో జాతీయ లైన్మన్ దివాస్ రోజును పురస్కరించుకొని విద్యుత్ ఉద్యోగులందరికీ సన్మానం చేశారు. ఈ సందర్భంగా లైన్మేన్ దివాస్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎడిఈ ఆంజనేయ రావు, ఏఈ శ్యామ్ రావు, సబ్ ఇంజనీర్ శశిధర్, లైన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రావు, నారాయణ, లైన్మెన్ వేణుగోపాల్ రెడ్డి శ్రీనివాస్, అసిస్టెంట్ లిన్మెన్ రమేష్, కిరణ్,గంగారాం, తిరుపతి, ప్రశాంత్, అన్మనెడ్ రవి, గణేష్, విద్యుత్ కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కనకం రమణయ్య శ్రీపాద రావు స్మారక అవార్డు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు, గాయకులు, సింగరేణి కోల్ ఇండియా స్థాయి కళాకారులు గోదావరిఖనికి చెందిన కనకం రమణయ్య శ్రీపాద రావు స్మారక అవార్డు అందుకున్నారు. కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వారు ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ స్పీకర్, కవి, సాహితీవేత్త స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 88వ జయంతి వేడుకలను కరీంనగర్ జిల్లా రంగినేని భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిధులు కుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు గుండ్ర కృపాదానం పాల్గొన్నారు. ఈ వేడుకల్లో కనకం రమణయ్యకు అతిథులు శ్రీపాద రావు స్మారక అవార్డు ప్రదానం చేసి, ఘనంగా సన్మానించినారు. అవార్డుకు ఎంపిక చేసి, అందజేసిన ఫోక్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు కృపాదానంకి కనకం రమణయ్య ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కనకం రమణయ్య ఈ అవార్డు అందుకోవడం పట్ల సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మిక నాయకులు, స్థానిక కళాకారులు అభినందించారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు... ఏర్పాట్లు పూర్తి

ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన

ఎద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయని, ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 23 సెంటర్లలో పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, నిర్వహించ నున్నట్లు, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు సుమారు 4894, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 5636 మంది,లో మొత్తం 10,530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఒ క జిల్లా పరీక్షల కమిటీ, 4 సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ఫ్లేయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# వేములవాడ వార్త



## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తాం

**- వేములవాడ రూరల్ బిజెపి అధ్యక్షులు పరమేష్**

**-బిజెపి అభ్యర్థి విజయం పట్ల రూరల్ బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తామని వేములవాడ రూరల్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బురుగుపల్లి పరమేష్ అన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి మల్కా కొమరయ్య విజయం సాధించడంతో వేములవాడ తెలంగాణ చౌక్‌లో రూరల్ మండల బిజెపి అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి ,స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని నమ్మి ఓటు వేసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న ర స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారం లోకి వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు, ధన్యవాదాలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో రూరల్ మండల ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ, కార్యదర్శి గుంటి వంశీకృష్ణ, సోషల్ మీడియా ఇన్చార్జ్ పెద్దపల్లి మనోజ్, సీనియర్ నాయకులు గుండెల్లి వేణు, తోట శేఖర్ ,లింగంపల్లి కుంటయ్యా, జంకే మధు, ఆవునూరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాజపా అభ్యర్థి ఘన విజయం

**-వేములవాడ అర్బన్ మండల బిజెపి ఆధ్వర్యంలో నంది కమాన్ వద్ద సంబరాలు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త: టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య ఘనవిజయం సాధించడంతో వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో వేములవాడ నంది కమాన్ వద్ద టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి విజాయోత్సవ సంబ రాలు నిర్వహించారు ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని రాబోయే అన్ని ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు ఘనవిజయం సాధించడం ఖాయమని ప్రధానమంత్రి మోడీ ద్వారా దేశం అభివృద్ధి సాధిస్తుందని అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వస్తే మరింతగా అభివృద్ధి సాధించడం ఖాయమని అన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థికి ఓట్లు వేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతపల్లి వెంకటేశ్వ రరావు, మోహన్ రావు, గుండెకర్ల లక్ష్మణ్, ఎరుగోక్కుల రమేష్, నర్సిం గోజు శంకర్, చల్ల నర్సయ్య, నాగుల సురేష్ గౌడ్, గంట మహేష్, చొక్కాల మధు, ముదం శ్రీనివాస్ సంజీవ్ రెడ్డి,బూర శేఖర్, ముడికే రాములు, ముడికే శ్రీనివాస్, కుమార్, పోచంపల్లి భాను, గడ్డి ప్రశాంత్ యాదవ్, చింతకుంట నర్సయ్య తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులు సమాజంలో గౌరవనీయమైన స్థాయికి ఎదగాలి

**-ముత్తారం ఎంపిడిఓ సురేష్**

ముత్తారం, ప్రభాతవార్త.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని సమాజంలో గౌరవనీయమైన స్థాయికి ఎదగాలని ముత్తారం ఎంపిడిఓ సురేష్ సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్లో మంగళవారం ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ సురేష్, ఎంపిఓ గోవర్ధన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులు కష్ట పడి చదువుకొని మంచి జీపిఎ సాధించాలని అన్నారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఉత్తమ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన డ్యాన్స్‌లు, వివిధ సాంస్కృతిక



కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ఫేర్వేల్ పార్టీ

వీర్నపల్లి ప్రభాత వార్త:





వీర్నపల్లి మండలంలోని మోడల్ స్కూల్లో మంగళవారం రోజు విద్యార్థుల విడుకోలు సమావేశం ఫేర్వెల్ పార్టీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులు కలిసి ఒక్కరి నొక్కరు తమ అనుభూతులను పంచుకున్నారు ఆటపాటలు నృత్య ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది వేదిక ద్వారా తమ మనసులోని మాటలను పంచుకున్నారు, తర్వాత పదో తరగతి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ డా., అశోక్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి వెళ్లి ప్రశాంత వాతావరణంలో ఆలోచించి తొందర పాటును విడి పరీక్షలు వ్రాయాలని మంచి ఉత్తీర్ణత సాధిధించి మండలానికి పాఠశాలకు మంచి పేరు తేవాలని, విద్యాతో ఏదైనా సాధించవచ్చునని విద్యార్థి దశను దిశను భవిష్యత్తును మార్చే చదువు పదో తరగతి అన్నారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయుడు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

## మందుబాబులకు సామాజిక సేవ శిక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:



మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 15 మంది మందుబాబులకు సామాజిక సేవ శిక్షను గోదావరిఖని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్ రెడ్డి విధించారు. ఎస్టీపీసీ, గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇటీవల జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 15 మంది మందుబాబులు మద్యం సేవించి పోలీసులకు పట్టుబడ్డారు. వీరిని మంగళవారం మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా పట్టుబడ్డ వారికి సామాజిక సేవలో భాగంగా అడ్డగుంటపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ మేరకు పోలీసులు ఈ శిక్షను అమలు చేశారు.

## ఎల్లమ్మ కుంట భూమి కబ్జాకు యత్నం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ గ్రామ పరిధిలోని ఎల్లమ్మకుంట కు చెందిన భూమిని గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే చదును చేసి కబ్జాకు యత్నిస్తున్నారని గ్రామస్తులు మంగళవారం తెలిపారు.ఎల్లమ్మ కుంట ఇరిగేషన్ శాఖ పరిధిలోకి వస్తుందని గ్రామస్తులు తెలుపగా.. ఇరిగేషన్ అధికారులు చదును చేసిన భూమిని పరిశీలించారు.

## చిన్నారులకు ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 33వ డివిజన్‌లో నివాసముండే తోటపల్లి రాజ్ కుమార్ స్వప్న దంపతులు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి పిల్లలు నలుగురు అనాథలయ్యారు. వారి దీన స్థితిని తెలుసుకున్న వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని సభ్యుల ద్వారా అందించారు. భవిష్యత్తులో వారికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, 33వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోం

**-ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం**

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ కళాశాలలు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం హెచ్చరించారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు కొన్ని ప్రైవేట్ కళాశాలలు హాల్ టికెట్స్ ఇవ్వకుండా మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇలాంటి కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని విద్యాధికారులను ఆయన డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ ప్రైవేటు కళాశాలల ఆగడాల గురించి ఇంటర్ బోర్డ్ కార్యదర్శి దృష్టికి సోమవారం ఎఐఎస్ఎఫ్ తీసుకపోవడం వల్ల సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు. ఇంటర్మీడియట్ హాల్ టికెట్స్ ఇవ్వలేదని విద్యార్థులు బాధపడవద్దని, గూగుల్‌లో టిజీబిఐఇ అని టైప్ చేసి హాల్ టికెట్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్ అప్లోడ్ చేసి గెట్ హాల్ టికెట్ అని సర్చ్ చేసి, హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. హాల్ టికెట్‌పై కళాశాలకు సంబంధించిన స్టాంపు లేకున్నా కూడా పరీక్ష రాసే అవకాశం ఇంటర్ బోర్డు కార్యదర్శి కల్పించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ కార్యదర్శి ఎల్లపల్లి సురేష్, కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, న్యాతరి పవన్, గాజుల వినయ్, బూడిద శ్రీపాద తదితరులు పాల్గొన్నారు.

**మంథని వార్త**

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

మంథని,ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తెలుగు, హిందీ,సంస్కృతం, ఉర్దూ పరీక్షలకు విద్యార్థులు హాజరు కానున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం అయ్యే ఈ పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యం ఐనా అనుమతించనున్నారు. మంథని లోని ప్రభుత్వ బాలికల, బాలుర కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. సీ సీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరగనున్నాయి. పరీక్షా కేంద్రాల సమాచారాన్ని తెలిపే క్యు ఆర్ కోడ్ ను హాల్ టికెట్ల పై ముద్రించారు.విద్యార్థులు సమయానికి అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. బాలికల కళాశాలలో 197 మంది, బాలుర కళాశాలలో 190 మంది ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు.

## పద్మశాలి సభను విజయవంతం చేయండి

మంథని ప్రభాతవార్త:



పద్మశాలి మహాసభలను విజయవంతంతో చేయాలని పద్మశాలి పెద్దపల్లి జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య పేర్కొన్నారు. మంగళవారం మంథనిలో పద్మశాలి కుల బాంధవులతో కలిసి అక్కడ సమావేశం నిర్వహించి అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు . 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ ను ఈనెల 8న తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సభలను హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈ నెల 9న నిర్వహించే పోస్టలను ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలిల సమస్యల పరిష్కారంతోపాటు ఆర్థికంగా రాజకీయంగా సామాజిక ప్రతినిధులతో ముఖాముఖి చర్చ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం పై భవిష్యత్తు లో తీసుకునే వివిధ అంశాలను చర్చించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి సభలను విజయవంతం చేయాలన్నారు. స్థానిక సంస్థల నుండి మొదలుకొని చట్టసభల్లో పద్మశాలీలు ఉండేలా ఐక్యంగా ఉండి పోరాడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలిల కు ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి, బుర్ర లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెగడ చందు, మంథని పద్మశాలి సంఘం ఓద్నాల శ్రీనివాస్ , భీముని వెంకటస్వామి , నాగుల రాజన్న, రామ రాజశేఖర్ వికె రవి , బండారి రాజేశం మెండే రాజయ్య గుడిమల్లం కుమార్ పెండెం నరేందర్ నాగుల రాజేందర్ పుల్ల ప్రసాద్ గాజంగి శేఖర్ శ్రీనివాస్ బదుగు సమ్మయ్య సిరిపురం రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## 10 నుండి 14 వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

ప్రభాతవార్త ఎలిగేడు:



మార్చి 10 నుండి 14 వరకు మండలంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పై మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు 100 ఇంటి పన్నుల వసూలు ట్రెజరర్లు జమ చేయాలన్నారు ఫీజులు చెల్లించి అప్లోడ్ చేయాలన్నారు వి డబ్ల్యూ ఎస్ సి ఈజిఎస్ క్యాష్ బుక్ ల నిర్వహణ రికార్డులు ఉపాధి హామీ పనుల నిర్వహణ జిపిపి ప్లాన్ ఎంటర్ చేయుట ఎంపీడబ్ల్యులకు ఇన్సూరెన్స్ కల్పించుట సెల్ టవర్ల సమాచారం గ్రామాల్లో ఉన్న దుకాణాలను గుర్తించి ట్రేడ్ లైసెన్సుల ఫీజు వసూలు చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరరావు ఎంపీఓ అరీఫ్ హుస్సేన్ పంచాయతీ కార్యదర్శులు సురేష్ రాచర్ల హరిబాబు అంజలి లలిత పాపయ్య శ్రవణ్ కుమార్ పున్నమయ్య మహేష్ ప్రతి తో పాటు ఈ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని దాచారంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు మరియు పాఠశాల వార్షికోత్సవము జరిగింది. ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా నృత్య ప్రదర్శన చేశారు. గత ఐదు సంవత్సరాల నుండి పాఠశాలలో చదివి వదిలి వెళుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు పాఠశాలతో వారి యొక్క గత స్మృతులను అనుభవాలను విద్యార్థిని విద్యార్థులతో పంచుకున్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి , ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, శ్రీను, దావీద్, శ్రీనివాస్, ఆనంద్ కుమార్, సురేష్, సంజీవ్, శ్రవణ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్, పంచాయతీ కార్యదర్శి బాలరాజ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశాలి మహాసభలను విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 9న హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ సభలు జరగనున్నాయని జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నిలయ్య, తెలంగాణ పద్మశాలి సేవా సంఘం ఆర్గనైజ్ సెక్రెటరీ బుర్ర లక్ష్మినారాయణ తెలిపారు. మంగళవారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శివాలయంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బండారి రాయమల్లు అధ్యక్షతన సభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సభలను పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చందు పెగడ, పోపా అధ్యక్షులు వడ్డేపల్లి దినేష్, ఆర్ఎస్ మూర్తి, సిరిపురం నరసయ్య, గుండేటి శంకర్, అన్నల్‌దాస్ శ్రీనివాస్, బొడ్డుల వేణు, కన్నం ప్రభాకర్, రాజేష్, దాసరి శ్రీనివాస్, బండారి స్రవంతి, తౌటం శాంతి, చింతల రాజేందర్, నాగేశ్వర రావు, సోడాల శ్రీను, బొడ్డుల శ్రీను తదితరులున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని కేశనపల్లి, దరియాపూర్, పోతారం గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టిజిఎన్‌పిడిసిఎల్ ముత్తారం అదనపు సహాయక ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి కేశనపల్లి లైన్ మరమ్మత్తుల దృష్ట్యా, చెట్ల కొమ్మలను తొలగించడం కోసం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నిరుపేద యువతి వివాహానికి అండగా

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం లోని మల్లన్న పేట గ్రామానికి చెందిన బుర్ర వెంకన్న , వజ్రవ్వ ల కుమార్తె వివాహం ఈ నెల ఆరో తేదీన జరగనుండగా నిరుపేద కుటుంబం కావటంతో అండగా నిలుస్తున్న గ్రామస్తులు. ఆవారి చందు ఐదు వేలు, సత్యసాయి అభయ హస్తం వారు కన్యాదాన సామగ్రి 25 కెజిల బియ్యం, పట్టుచీర అందించారు. అలాగే గ్రామస్తులు 2 క్వింటాళ్ల బియ్యం తోపాటు ముప్పై వెయ్యి ఒక వెయ్యి రూపాయల తో మొత్తం 50 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమ లో గ్రామ యువకులు ఆవారి చందు, మామిడిపెల్లి పోచమల్లు, బండారి శ్రీనివాస్, దారపు వంశీ, తాజా మాజీ ఎంపీటీసీ గోస్కుల రాజన్న , భీమ సత్యం, అవారి లచ్చన్న, గర్వంద వెంకన్న, గర్వంద రవి, ఎస్ ఎం సి చైర్మన్ పడాల మల్లారెడ్డి, పడాల గంగారెడ్డి, మామిడిపెల్లి పోచమల్లు, బండారి శ్రీనివాస్, గాజుల తిరుపతి, గుగ్గిళ్ళ నరేష్, బండి సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రజా పాలనలో భాగంగా గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు మంగళవారం వచ్చిన ప్రజల నుంచి సమస్యలను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అడిగి తెలుసుకొని పరిష్కరించారు. పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన రవి అనే వ్యక్తి తన తండ్రి కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో 5 సంవత్సరాల కింద పనిచేస్తూ అనారోగ్యంతో మరణించాడని, తన తండ్రి స్థానంలో తనకు కేశోరాంలో ఉద్యోగం కల్పించాలని ఎమ్మెల్యేను కోరగా, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ మెనేజర్‌ను ఫోన్ ద్వారా ఎమ్మెల్యే సంప్రదించి ఈ విషయంపై మాట్లాడారు. తప్పకుండా రవికి కేశోరాంలో ఉద్యోగం కల్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కన్నాల గ్రామానికి చెందిన పలువురు నిరుద్యోగులు ఎమ్మెల్యేను కలిసి రామగుండం మెడికల్ కాలేజీలో ఉపాధి కల్పించాలని కోరగా, కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ ఫైల్స్‌పై సంతకాలు చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వారికి ఆరోగ్యశ్రీ కార్డు లేనందున తహశీల్దార్ కార్యాలయానికి ఫోన్ చేసి బిపిఎస్ ఇవ్వాలని సూచించారు.

## స్కానింగ్ సెంటర్లలో విస్తృత తనిఖీలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గర్భధారణ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం అమలు తీరు పర్యవేక్షణలో భాగంగా జిల్లాలో ప్రత్యేక బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రత్యేక బృందాలతోపాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.అన్న ప్రసన్న కుమారి, కుటుంబ సంక్షేమ, ప్రజారోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం నుండి వచ్చిన రాష్ట్ర పరిశీలకురాలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలోని లోటస్ స్కానింగ్ సెంటర్, విజయ ఫెర్టిలిటీ సెంటర్‌లను తనిఖీ చేశారు. వీటి నిర్వహణ సక్రమంగా ఉందని అన్నారు. తర్వాత ధర్మారంలోని శ్రీ సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్‌లో గల స్కానింగ్ కేంద్రంను తనిఖీ నిర్వహించారు. ఈ ఆసుపత్రిలో రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్‌ల, మెడికల్ టెర్మినేషన్ అఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటిపి) చేసే ఆసుపత్రుల నిర్వాహకులు లింగ నిర్ధారణ చేసిన, చట్ట విరుద్ధ గర్భ స్రావాలు చేసిన జరిమానాతోపాటు క్రిమినల్ కేసులు కూడా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ వాణి శ్రీ, డేటా ఎంట్రీ ఆపరేటర్ సదానందం పాల్గొన్నారు. జనరల్ ఆస్పత్రి రామగుండం నుండి గైనకాలజిస్ట్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతి పాల్గొని టెక్నికల్ అసిస్టెంట్ అందించారు.

# ధర్మపురి వార్త



## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి ప్రభాతవార్త:



భరణి నక్షత్రం పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ యమ ధర్మరాజు దేవాలయంలో మంగళ వారం అర్చ కులు, వేదపండితులు అభిషేకం నిర్వ హించారు . ఉదయం వేళలో స్వామి వారికి పురుష సూక్తం, శ్రీ లక్ష్మీ సూక్తం, మన్య సూక్తంతో అభి షేకం నిర్వహించారు. అలాగే ఆయుష్య హోమం, హారతి ,మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు యమధర్మరాజు ఆలయంతో పాటు నరసింహస్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధి కారి కే, రాము సందర్శించారు, తరగతి గదిలో, పదవ తరగతి విద్యార్థుల ప్రగతిని, పరిశీలించారు, త్వరలో జరుగ నున్న పదవ తరగతి 2025 పరీక్ష నిర్వహణకు ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు, కేంద్రంలోని వసతులను అడిగి తెలుసుకొన్నారు. పరీక్ష రాసే తరగతి గదులను, సిసి కెమెరాల అమరిక, వాటిలో విద్యుత్ సౌకర్యము, సదుపాయాన్ని త్రాగునీటి సౌకర్యాన్ని ,మూత్రశాలల సదుపాయాన్ని పిల్లలు కూర్చునేందుకు బెంచీల సౌకర్యాన్ని గమనించి , అవసరమైన ఇతర వసతులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా నిబంధనల ప్రకారం వసతులు కల్పించాలని ఆదేశించారు. అలాగే ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు, వీరి వెంట మండల విద్యాధికారి రామచంద్రం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉన్నారు

## పేకాట రాయుళ్లు అరెస్ట్

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని గౌరాపూర్ గ్రామ శివారులో మంగళవారం రోజున సుమారు 5 గంటల సమయంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం అందుకున్న కొడిమ్యాల ఎస్ఐ సందీప్ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరానికి వెళ్ళగా ఎనిమిది మంది శ్రీపతి హరి, పత్తిపాక స్వామి, గరిగంటి మల్లేశం, గరిగంటి చంద్ర వాసు, చెవిటి గోవిందు, జీవన్ రెడ్డి, మంగలి వెంకటేష్, సాలె శ్రీనులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించారు. ఎనిమిది మందిలో ఐదుగురు వ్యక్తులు అరెస్ట్ అయినట్లు మిగతా ముగ్గురు వ్యక్తులు తప్పించుకున్నట్లు ఎస్ ఐ తెలిపారు. అట్టి వ్యక్తుల వద్ద నుండి 16,950 రూపాయలు లభించినట్లు అట్టి డబ్బులను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు.

# యూరియా అమ్మకాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దు

**-జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



సహకార సంఘాల ద్వారా యూరియా అమ్మకాలు సక్రమంగా జరిగేలా చూడాలని, రైతులకు పట్టా పాస్ బుక్ లో భూమిని బట్టి యూరియా సరఫరా చేయాలని, యూరియా అమ్మకాల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. మెట్ పెల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి,పలు రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ పాస్ ద్వార మాత్రమే రైతులకు అమ్మకాలు జరపాలని,ఒక రైతుకు ఎన్ని యూరియా బస్తాలు ఇస్తున్నారు అని పిఏసీఎస్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రైవేట్ ఫర్టిలైజర్స్ ద్వారా యూరియా అమ్మకాలు ఎలా జరుపుతున్నారు అని వివరాలు తెలుసుకున్నారు. యూరియా బస్తాలు ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మకాలు జరపాలని అధికారులకు తెలిపారు.స్టాక్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని, పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేయాలని సూచించారు.కలెక్టర్ వెంట డిపిఓ మధన్ మోహన్,ఎంపీడీవో మహేశ్వర్ రెడ్డి, ఏ ఓ దీపిక, ఆర్ ఐ ఉమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :





ప్రభుత్వం నిర్దేశించిన ఇండ్ల నమూనా ప్రకారం లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఇబ్రహీం పట్నం మండలం ఎర్రపూర్, ఎర్రపూర్ తండా, గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల యొక్క స్థలాలను సంబంధిత అధికారులతో కలసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నమూనా ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం ప్రక్రియ ను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన వారికి మొదటి దశలో బేస్మెంట్ లేవల్ లో 1 లక్ష రూపాయలు గోడల నిర్మాణం దశలో 1 లక్ష రూపాయలు, స్లాబ్ దశలో 2 లక్షల రూపాయలు, మిగతావి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుని కలర్ వేసిన తరువాత 1 లక్ష రూపాయలు ప్రభుత్వం నుండి కేటాయించబడుతుందని అన్నారు. గృహ నిర్మాణ మేస్త్రీలు కార్మికులు సకాలంలో ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు సహకారం అందించాలని తెలిపారు. గృహ నిర్మాణ ఇందిరమ్మ యాప్ లో పొందుపరిచే విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట డిపిఓ మధన్ మోహన్, డి ఈ హౌసింగ్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు

**- మల్కపేట రిజర్వాయర్‌లోకి నీటి విడుదలకు అన్ని ఏర్పాట్లు**

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

కొనరావుపేట, ప్రభాతవార్త.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మిడ్ మానేరు నుంచి మల్కపేట రిజర్వాయర్‌లోకి నీటి విడుదలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. కొనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్, గేట్స్, అండర్ టన్నెల్, పంప్ హౌస్, మోటార్లు, కంట్రోల్ రూం, విద్యుత్ సరఫరా వ్యవస్థలను కలెక్టర్ మంగళవారం తనిఖ చేశారు. మల్కపేట రిజర్వాయర్‌లో ప్రస్తుతం నీటి నిల్వ ఎంత ఉందని జిల్లా నీటి పారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డిని ఆరా తీయగా, ఈ రోజు 0.75 టిఎంసిల నీరు ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు బోయినపల్లి మండలంలోని మిడ్ మానేరు నుంచి ఈ రోజు 0.5 టిఎంసిల నీటి విడుదలకు



అన్ని ఏర్పాట్లు చేశామని, ఈ నీరు మల్కపేట రిజర్వాయర్‌కు చేరుకోగానే, దీని పరిధిలోని ఎల్లారెడ్డిపేట మండలంలోని మైసమ్మ చెరువు, సింగ సముద్రం చెరువుకు నీటిని తరలిస్తామని వివరించారు. ప్రాజెక్ట్ పరిధిలో పంటలు వేసిన రైతులు సాగునీటి విషయమై ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రాజెక్ట్‌లో నీటి నిలువలు ఉన్నాయని తెలిపారు. నీటి పారుదల శాఖ అధికారులు సైతం నిత్యం అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉంటున్నారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఈఈ కిషోర్, డిఈఈలు సత్యనారాయణ, శ్రీనివాస్, వినోద్ తదితరులున్నారు.

# బీర్పూర్ మండలంలో బిజెపి సంబరాలు

బీర్పూర్, ప్రభాతావార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో తుంగూరు గ్రామంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి విజయం సాధించిన సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి మల్క కొమరయ్య గెలుపును పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ బీర్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు తుంగూరు గ్రామంలోని బస్టాండ్ వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవలు నిర్వహించరు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి మండల అధ్యక్షుడు ఆడేపు నర్సయ్య , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జిల్లా ఇన్చార్జి పాత రమేష్, మండల ఇన్చార్జి రవి, పట్టబద్రుల ఎమ్మెల్సీ ఇన్చార్జి ఘర్మకుర్తి రమేష్, సీనియర్ నాయకులు శ్రీపతి రమేష్, మాట్లాడుతూ ఈ విజయాన్ని కార్య కర్తలకు మరియు ఉపాధ్యాయులకు అంకితం చేస్తున్నమని కార్యకర్తల నిర్విరామ కృషి వలన ఈ విజయం సాధ్యమైందని రానున్న రోజుల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారానికి తీసుకొచ్చే దిశగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు. తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల్లో ఇదే ఉత్సాహంతో రెట్టింపు సీట్లను కైవసం చేసుకోవాలని బీర్పూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అత్యధిక స్థానాలు విజయం సాధించాలని ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని బిజెపి పార్టీకి ప్రతి చోట మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మణ్, మామిడిపెల్లి లింగన్న, తోట నరేందర్,కస్తూరి లక్ష్మణ్, శీలం భూమేష్, రంజిత్, పెండ్యాల ప్రతాప్, కంది రమేష్,మల్లేష్, మరియు మండలంలోని వివిధ గ్రామాల బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మల్కపేట రిజర్వాయర్‌కు నీటి విడుదల

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:



మధ్యమనేరు ప్రాజెక్ట్ నుంచి ఎట్టకేలకు మల్కపేట రిజర్వాయర్ కు నీటిని విడుదల చేశారు. ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో మిడ్ మానేర్ నుంచి కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్ కు నీటి పంపింగ్ మొదలైంది. హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు.. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలంలోని మిడ్ మానేరు ప్రాజెక్ట్ నుండి కోనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్ కు అధికారులు నీటిని విడుదల చేయడం జరిగింది. రైతులకు నీటి విడుదల కోసం ప్రభు త్వం రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ , సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి అధికారు లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రత్యేక చొరవతో రైతులకు సాగునీటిని రైతులకు విడుదల చేయడం జరిగింది..కాగ మల్కపేట రిజర్వాయర్ కి నీటిని విడుదల చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# మున్సిపల్ పరిధిలో పన్నులు సకాలంలో చెల్లించాలి

**అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేకాధికారి బిఎస్ లత**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధి కి తోడ్పడాలని అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీస్ ),మున్సిపల్ ప్రత్యేక అధికారి బిఎస్ లత అన్నారు.పట్టణంలోని ఇంటి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, ఎల్ఆర్ఎస్ అప్లికేషన్స్ లను మంగళవారం అదనపు కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలందరూ మున్సిపాలిటీకి కట్టవలసిన ఇంటి పన్ను ,నల్లా బిల్లు, ట్రేడ్ లైసెన్స్ సకాలంలో చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, టి పి ఓ రాజేంద్రప్రసాద్, రెవెన్యూ ఆఫీసర్ మిర్జా అజ్మతుల్లా బేగ్, టి పి ఎస్ అశోక్,ఆర్ ఐ అక్షయ్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు వ్రాయండి

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మస్థైర్యం తో పరీక్షలు వ్రాయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం హైదరాబాద్ నుండి పత్రికా ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ..మీ లెక్చరర్లు, తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసే సమయమని,మీ జ్ఞానాన్ని, 1మీ మీద మీకున్న నమ్మకాన్ని పరీక్షించుకునే సమయం రానే వచ్చిందని,పరీక్షల్లో మనోధైర్యం తో ముందడుగు వేయాలని అన్నారు.అలాగే ఇన్ని రోజుల కష్టానికి తగిన ఫలితం దక్కబోతుందని,మీ ప్రిపరేషన్ మీద నమ్మకం ఉంచి, ఎటువంటి అధైర్యానికి లోను కాకుండా, ఈ పరీక్షల్లో మీరు సాధించబోయే గెలుపు, మీరు భవిష్యత్తులో సాధించబోయే ఎన్నో విజయాలకు మొదటి మెట్టు అని ఇంటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.